ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. H 543 ఉదయం

TELEPHONE : 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 9 సంచిక 291 విజయవాడ, ఏప్రిల్ 24, 1969 గురువారం 6 పేజీలు 12 పైసలు

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా	పోస్టు ద్వారా
	రూ. పై.	రూ. పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

వర్క్స్ లేపన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో. బా. నం. 244 విజయవాడ-2.

జరిగే అక్రమాలను అరికట్టడానికి సరికొత్త సంచలనాత్మక శీర్షికలతో

జ్యోతి వార పత్రిక వెలువడుతున్నది.

విడి ప్రతి : 25 పైసలు సాలు చందా : 12/-

మీరు చూచారా ? ఏజెంట్ల నడగండి.

ఏజెంట్లు లేనిచోట ఏజెంట్లు కావలెను.

ఆఫీసు : జ్యోతి వార పత్రిక, రామచంద్రరావు రోడ్, విజయవాడ-2.

తెలంగాణా ప్రాంతీయ సంఘానికి చట్టబద్ధమైన అధికారాలు

తనకు ఎట్టి అభ్యంతరం లేదని ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 23—

తెలంగాణా ప్రాంతీయ సంఘానికి చట్టబద్ధమైన అధికారాలు ఇచ్చి, తెలంగాణా ప్రజలలో రక్షణల అమలుపట్ల విశ్వాసం కలుగజేయడానికి తనకెట్టి అభ్యంతరం లేదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో చెప్పారు.

మూడు రోజులపాటు జరిగిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశం నేడు ముగిసింది.

ముగింపు సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలుగుజాతి సమైక్యానికి కాంగ్రెసు వాదులందరు క్రమశిక్షణ కలిగిన సైనికులవలె బయలుదేరి ప్రజలలో ప్రచారం చేయాలని ఆదేశించారు.

తెలంగాణా మిగులు నిధులు

తెలంగాణా మిగులు నిధులు ఏ మేరకు వున్నవో మే నెలాఖరులోగా తెలియగలదని ఆయన అన్నారు.

కాకాని ప్రసంగం

అంతకుముందు ప్రదేశ్ కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకట రత్నం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సమైక్యత పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాన్ని సర్వసభ్య సమావేశం చర్చించినదని, పత్రికల సలహాలు ఒక కార్యక్రమం రూపొందించడానికి అవకాశం కలిగిందని తెలియజేశారు. చర్చలు ఐక్యతకు దోహదం కలిగించేవిధంగా జరిగినవని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి తన ప్రసంగంలో ఇలా చెప్పారు :

"మన రాష్ట్రంలో అనేక స్థానాలలో కార్యకర్తలు నిర్వహిస్తున్న పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, జిల్లా పరిషత్తుల అధ్యక్షులు, ఇతరులు ప్రదేశ్ కాంగ్రెసు సదస్సులోను, అంతకుముందు జరిగినతెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు సదస్సులోను తమతమ అభిప్రాయాలను వ్యక్తపరచారు.

మనం ప్రజాస్వామ్యంలో సాగిపోతున్నాము భిన్నాభిప్రాయాలు కలిగిన వారికి ఉద్దేశ్యంగా తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేసేందుకు అవకాశం కలిగించే సంప్రదాయమిది.

అయినా, ఈ భిన్నాభిప్రాయాలలోని అంతరార్థాన్ని గ్రహించి అందరూ అమలు జరిపేందుకు వీలుగా ఒకే కార్యక్రమాన్ని నిర్ణయించుకుంటాము దానిని అంతా గౌరవించి పాటించాలి

"సమైక్య ఆంధ్రప్రదేశ్ వర్ధిల్లాలని అందరూ ఆకాంక్షిస్తున్నారని అనుకుంటున్నాను.

ఒకే సంస్కృతి, ఒకే భాష

"ఒకే సంస్కృతి, ఒకే భాషకు చెందిన వాళ్ళం, భేదాభిప్రాయాలు పొడమనీయని వాటి నన్నింటిని మరచి, మనలను ఐక్యపరచేది మన ఈ ఏక సంస్కృతి, ఏకైక భాషయే కాక భారతదేశంలో కూడా మొత్తం జాతిని సమైక్యంగా నిలబెట్టేది భారతీయ సంస్కృతి, రామాయణ, భారత, భాగవతాలు. తెలుగువారిని ఒకటిగా నిలబెట్టేది తెలుగుభాష. ఎంతో కాలంతరువాత మన తెలుగుజాతి ఒకటైనది.

"ఉద్రేకాలు విచ్ఛిత్తికి దారితీయకూడదు"

"ఉద్రేకాలు రావచ్చు. రావలసింది రాక పోయినప్పుడు కోపం వస్తుంది. కాని ఈ కోపం విచ్ఛిత్తికి దారితీయకూడదు. తెలుగు ఉద్యమం కోసం త్యాగంచేసిన నాయకులను తలచుకున్నప్పుడు మనం ఎంత చిన్న విషయాలకోసం పోరాడుకుంటున్నాము? కాంగ్రెసు కార్యకర్తలమైన మనం విగ్రహాన్ని పెంచుకోవాలి. దూరదృష్టితో మెలగాలి."

తెలుగుజాతి ఆశలు అర్థం చేసుకోవాలి"

"నే నిక్కడ ముఖ్యమంత్రిగా మాట్లాడుతున్నాను. కాంగ్రెసు కార్యకర్తగా మాట్లాడుతున్నాను. కాంగ్రెసు ప్రజలను ఒప్పించగలదన్న విశ్వాసం వుంటే జాతి ఆశలు అర్థంచేసుకొని జాతిని ముందుకు నడిపించే విధంగా ఆలోచించాలి.

"మనం చేపేది మంచిదైనప్పుడు ప్రజల కోర్కెలు అర్థంచేసుకొనవలసిన అవసరం లేదని భావించడం పొరపాటు,

"పదవులు ముఖ్యంకాదు"

"నేను ముఖ్యమంత్రి పదవిలో వుండవచ్చు. పదవులు వుంటాయి. పోతాయి. అయినా మనలక్ష్యాన్ని మరచిపోరాదు.

విశాలాంధ్ర ఏర్పాటు

"1956లో విశాలాంధ్రకాక మహాంధ్ర ఏర్పడినప్పుడు పైనాటిగానున్న మిత్రులు అనుమానాలు వ్యక్తం చేయగా రక్షణలు కల్పించాము. హక్కులు సృష్టించలేదు. భయాలు పోగొట్టడానికి రక్షణలు కల్పించాము.

రక్షణల పొడిగింపు

"తరువాత ప్రభుత్వాలు మారాయి. కొన్ని లోపాలు జరిగాయి. జూలై మాసంలో ఈ పొరపాటు మా దృష్టికి వచ్చినప్పుడు ఎవరి బలాత్కారం లేకుండానే రక్షణలను పొడిగించవలసిందిగా కేంద్రాన్ని కోరాము. నిర్లక్ష్యం చేయలేదు. ప్రాంతీయ సంఘంతో సంప్రతింపులు జరుపుతూనే వచ్చాము. అనేకమందితో చర్చలు జరిపాము. 19 వ తేదీన ఒప్పందం జరిపింది. అందులో పొరపాటు ఒప్పుకున్నాము. పొరపాటును ఒప్పుకోవడం తప్పని ప్రమాదకరమైన వాదనలు చేసి. కొంత మంది స్వప్రయోజనాలకు ఉపయోగించుకొనడానికి చూస్తే ఆశ్చర్యం వేసింది. చేసిన తప్పు ఒప్పుకోవడం గాంధి పద్ధతి అని ఒప్పుకున్నాను.

(మిగతా 3 వ పేజీలో)

మిగులు నిధుల లెక్కలు మే నెలలోగా పూర్తికాగలవని వివరణ

అపర గాంధి

"గాంధీజీ శిష్యుడనైనందున చేసిన తప్పులు ఒప్పుకొనడం నా విద్యుక్త ధర్మం"
—శ్రీ బ్రహ్మానందరెడ్డి

రాష్ట్రప్రభుత్వ విధానాలను విమర్శించిన పెద్దలు, పత్రికలపై శ్రీ బ్రహ్మానందరెడ్డి దాడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 23—

తెలంగాణా మిగులు నిధులను నిర్ణయించడానికి ఉన్నతాధికారసంఘం

సుప్రీంకోర్టు జడ్జి శ్రీ వి. భార్గవ అధ్యక్షుడుగా

మే 31 వ తేదీనాటి నివేదిక సమర్పించాలని నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23—

తెలంగాణా మిగులు నిధులను నిర్ణయించడానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ వశిష్ఠ భార్గవా అధ్యక్షుడుగా ఒక ఉన్నతాధికార సంఘాన్ని భారత ప్రభుత్వం నియమించింది.

తెలంగాణా ప్రాంతం పురోభివృద్ధిని శీఘ్రతరంచేసి ఉద్యోగావకాశాలను అధికం కావించడానికి మొత్తం ఆంధ్రప్రదేశ్ సమస్త ఆర్థికాభ్యున్నతికి తగిన పరిస్థితులను సృష్టించడానికి ప్రభుత్వం గైకొన్న నిర్దిష్టమైన చర్యలలో ఇదొకటి.

తెలంగాణా ప్రాంతం పురోభివృద్ధికి వినియోగించి వుండవలసిన మిగులు నిధులను అందనా వేయడానికి నియమించిన ఈ కమిటీలో ఇతర సభ్యులు వీరు : ప్రొఫెసర్ ఎం. వి. మాథుర్, అసియా విద్యా, ప్రణాళిక, పరిపాలన సంస్థ డైరెక్టర్, శ్రీ హరిదాసులు, అదనపు డిప్యూటీ కంట్రోలర్, ఆడిట్ జనరల్, శ్రీ టి. ఎస్. కృష్ణస్వామి ఇందులోమూడవ వారు కమిటీకి కార్యదర్శిగా వుంటారు.

కేంద్రప్రభుత్వం హోం మంత్రిత్వశాఖ నేడొక్కరోజ ఒక ప్రకటనను విడుదలచేసింది. తెలంగాణా మిగులు నిధులను వినియోగించే విషయమై ఆంధ్ర, తెలంగాణా ప్రతినిధుల మధ్య కుదిరిన ఒప్పందాలను ఉన్నతాధికారసంఘం లెక్కలకి తీసికొనగలదని అది పేర్కొన్నది.

1956 నవంబర్ ఒకటవ తేదీనుంచి 1968 మార్చి 31 వ తేదీవరకు మిగులు నిధులు ఏమేరకు కలవన్న విషయమై వెలువరించవలసిన అంచనాలను ఈ కమిటి తయారుచేస్తుంది. మిగులు నిధులలో ఖర్చు చేయని మొత్తాల గురించిన లెక్కలను కూడా అది ఎప్పటికప్పుడు జరుపుతుంది. ఈ అంచనాల విషయంలో వచ్చిన విజ్ఞప్తులను కూడా అది పరిశీలిస్తుంది.

ఒప్పందాల ప్రకారం తెలంగాణా ప్రాంతం పురోభివృద్ధికి ఖర్చుచేసి వుండవలసిన మొత్తాలను అంచనావేసి, 1968 మార్చి 31 వ తేదీవరకు ఖర్చు చేయకుండా వున్న మిగులు నిధులు ఎంతవరకు కలవో ఈ కమిటీ నిర్ణయిస్తుంది.

తెలంగాణానుంచి మిగులు నిధులను భవిష్యత్తులో ఎప్పటికప్పుడు నిర్ణయించవలసివున్న అంశంపై కూడా ఈ కమిటీ తగు సూచనలను రూపొందించి సమర్పించవలసి వుంటుంది.

ఈ ఉన్నతాధికార సంఘం మే 31వ తేదీ నాటికి తన నివేదికను ప్రభుత్వానికి అందజేయవలసి వుంటుంది.



ఒంటి స్తంభంతో మిగిలిన మేడ

చెరియాల్ కాల్పులలో ఇరువురి మరణం

మరొక ఇద్దరికి గాయాలు : సబ్ ఇన్‌స్పెక్టర్ ఆస్తి దహనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 23 —

వరంగల్ జిల్లా చెరియాల్‌లోని నిన్న ప్రదర్శకులను చెదరగొట్టే నిమిత్తం పోలీసులు కాల్పులు జరిపిన ఫలితంగా ఇరువురు మరణించారు. మరి ఇరువురికు గాయాలు తగిలినవి.

గాయాలు తగిలినవారిని వరంగల్‌లోని ఎమ్. జి. ఎమ్. ఆస్పత్రిలో చేర్చారు. వారి పరిస్థితి ప్రమాదస్థితిలో వున్నట్టు తెలుస్తున్నది.

ఒక సబ్ ఇన్‌స్పెక్టరుకు, మరి ఆరుగురు పోలీసు కానిస్టేబుల్స్‌కు కూడా గాయాలు తగిలినవి.

ప్రదర్శకులు సబ్ ఇన్‌స్పెక్టరు ఇంటిపై కూడా దాడిచేసి, మోటార్ సైకిల్‌తో పాటు ఆయన ఆస్తిపాస్తులను తగులబెట్టారు.

ములుగులో 17 మంది అరెస్టు

నిన్న ములుగు గ్రామంలో తహసీల్దార్ కార్యాలయం ముందు పికెటింగ్ జరుపుతున్న 17 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

ఆదిలాబాద్ వద్ద ఆర్. టి. సి. బస్సు దగ్ధం

గత రాత్రి ఆదిలాబాద్ నుంచి చిన్నూరుకు వెడుతున్న ఆర్. టి. సి బస్సును చీమనపరం గ్రామం వద్ద సుమారు 50 మంది దుండగులు ఆపి బలవంతంగా ప్రయాణీకులను దింపివేసి, తగులబెట్టారు. బస్సు పూర్తిగా దగ్ధమయింది.

హైదరాబాద్‌లో 14 మంది అరెస్టు

నేడు సెక్రటేరియట్ ముందు నిషేధాజ్ఞలను ఉల్లంఘించి ప్రదర్శనలు జరుపుతున్న 14 మంది దాదురను పోలీసులు అరెస్టు చేశారు.

ఏప్రిల్ 18 వ తేదీ రాత్రి రెడ్డిగూడెం వద్ద నిరసనగా ప్రసంగించినట్లు ఆరోపించి శ్రీ రామకృష్ణ అనే వ్యక్తిని అరెస్టు చేశారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, ఏప్రిల్ 23—

విజయవాడలో నేటి ఉష్ణోగ్రత 101.1 డిగ్రీలు (ఫారన్ హైట్.)

హైదరాబాద్‌లో : 100.4 డిగ్రీలు.

తెలంగాణా మిగులు నిధులను నిర్ణయించడానికి ఉన్నతాధికారసంఘం

పత్రికలపై ముఖ్యమంత్రి విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 23 — తన మీద కొన్ని పత్రికలు అనవసరంగా ప్రతిరోజూ బొమ్మలు చేస్తున్నవని, దానికి బదులు శ్రీరామస్వామి బొమ్మ చేసినా పుణ్యం, పురుషార్థం దక్కుతుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నే దిక్కుడ అభిప్రాయపడినారు.

ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ తనను గురించి లేనిపోని తప్పుడు ప్రచారం కొందరు పెద్దలే చేస్తున్నారని, 75 సంవత్సరాలు వచ్చిన పెద్దమనిషికి కూడా ఇంకా పదవిపైన ఆపేక్ష వుంటే యువతరం ఏమి కావాలని ఆయన ప్రశ్నించారు.

జరిగిన తప్పులు తాను ఒప్పుకొన్నందున కొందరు పెద్దలు వివరీత వ్యాఖ్యానం చేశారని, చేసిన తప్పులు ఒప్పుకోవడం గాంధీజీ శిష్యుడుగా తన విధ్యుక్తధర్మమని తాను నమ్ముతున్నానని ఆయన అన్నారు.

చతుర్థ ప్రణాళికలో సోమశిల ప్రాజెక్టు

డాక్టర్ కె. ఎల్. రావుకు నెల్లూరుజిల్లా ప్రముఖుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 23— చతుర్థ ప్రణాళికలో సోమశిల ప్రాజెక్టును చేపట్టవలసిన అత్యవసర ప్రాముఖ్యతను వివరిస్తూ కేంద్ర నీటి పారుదల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావుకు ఒక ప్రతినిధివర్గం వినతి పత్రాన్ని సమర్పించింది.

ఈ ప్రతినిధి వర్గానికి నెల్లూరు పరిషత్ చైర్మన్ శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి నాయకత్వం వహించారు. అందులో శాసన సభ్యులు శ్రీ చెఱువాడ పాపిరెడ్డికూడా వున్నారు.

నానుయాతితో పరిశీలించగలనని, ఈ ప్రాజెక్టు నిర్మాణంలో తమ శాఖవారు ప్రభుత్వంకూడా తమకు మంచినీటిని ఎగువ దిండంగం ఈ ప్రాజెక్టుకు పెట్టబడి పెట్టడం ద్వారా లోటుతీరడానికి ప్రయత్నాలు చేయాలని డాక్టర్ కె. ఎల్. రావు అన్నట్టు తెలుస్తున్నది.

మే ఎనిమిదవ తేదీన తమిళనాడు ముఖ్యమంత్రిని కలుసుకొని చర్చించవలసి వుంది. అప్పుడు తాము కూడా అక్కడే వుంటాను కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు అన్నట్టు తెలుస్తున్నది.

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సి. ఎస్. 480 కోటులు చేరింద తగినవి శ్రీ పాపిరెడ్డి మా. ంచారు.

ఈ ప్రతినిధి వర్గంలోని ఇతరసభ్యులు: శ్రీయుతులు అనేం సంజీవ రెడ్డి, వెంకటరెడ్డి, వి. వెంకట సుబ్బారెడ్డి, వి. వెంకటస్వామిరెడ్డి, కె. శ్రీనివాసులు రెడ్డి, ఎస్. శ్రీనివాసులురెడ్డి, ఎ. దక్షవత్సల రెడ్డి, అనినారాయణరెడ్డి, కాదా రమణారెడ్డి, టి. రామచంద్రరెడ్డి వున్నారు.

(కి.దటి అదివారంనాడు ఒకే అవుకు మూడు దూడలు పుడినవి రాజాపేట వార్త

పడవ మునక : 60 మంది దుర్మరణం

గండక్ నదిలో ఛాప్రావద్ద దుర్ఘటన

పాట్నా, ఏప్రిల్ 23— గండక్ నదిని పడవపై దాటడానికి ప్రయత్నించిన 60 మంది కార్మికులు నిన్న చనిపోయినట్టు తెలుస్తున్నది.

దుమారియా ఘాట్ వంతెనవద్ద ఈ పడవ పట్టేటిలో మునిగిపోయినట్టు ఇక్కడికు అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఈ దుర్ఘటన పాలైనవారిలో ఏడుగురు నేటి ఉదయం వరకు కనిపించలేదు.

ఈ ఏడాదం ఇక్కడికు సుమారు 50 మైళ్ళ దూరంలో జరిగింది

దుమారియాఘాట్ వంతెనను కట్టడంలో కార్మికులు కీలకపాత్ర వున్నారు. కరిగి పడవ వలన ఇంటికి వస్తుండగా ఈ విషాద సంఘటన జరిగింది.

ప్రదేశ్ కాంగ్రెస్‌వాదుల సదస్సు నిర్వహణలో గందరగోళం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 23— పి సి సి. అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నం, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గారి మధ్య సమన్వయం లోపించిన ఫలితంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు వాదుల మూడు రోజుల సదస్సు నిర్వహణలో ఎంతో గందరగోళం ఏర్పడింది.

ఈ సదస్సు మూడు రోజులపాటు జరుగుతుందని ముందుగా ప్రకటించినప్పటికీ ఈ సమావేశం నిన్న రాత్రికల్లా ముగియాలని నిన్న సాయంత్రం అకస్మికంగా నిర్ణయించారు. ఈ దృష్టితో నిన్న సాయంత్రం ప్రసంగాలను తగ్గించారు. 15 మంది సభ్యులు ప్రసంగించడానికి అవకాశం కూడా ఇవ్వలేదు.

అయితే గత రాత్రి ఎనిమిది గంటలకు చర్చకు తాను రేపు ఉదయం సమాధానం చెప్పగలనని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇది పి సి సి అధ్యక్షుడికి కూడా ఆశ్చర్యం కలిగించింది.

ఈ గందరగోళం ఫలితంగా పి సి సి. అధ్యక్షుడు కనీసం 15 మంది సభ్యులకు ప్రసంగించడానికి అవకాశమివ్వలేదు. వారిలో శ్రీ ఎనుగు లక్ష్మణ్ శ్రీ మాగంటి అంజిరెడ్డి, శ్రీ వడ్డెండ్ల భాస్కరరావు ప్రభృతులు వున్నారు.

"రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలన విధించాలి"

మాజీమంత్రి శ్రీ ఎం. నరసింగరావు సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 23—

రాష్ట్రంలో సాధారణ పరిస్థితి పునరుద్ధరణకు మూడు నుంచి ఆరు నెలల వరకు రాష్ట్రపతి పరిపాలన విధించాలని రాష్ట్ర మాజీ హోం మంత్రి శ్రీ ఎం. నరసింగరావు నేడొక ప్రకటనలో కోరారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం తక్షణం రాజీనామా చేయవలసిన అవసరత వుందని ఆయన అన్నారు.

నాయకత్వంపట్ల తెలంగాణా ప్రజలకు ఎటి విశ్వాసం లేదని, నాయకత్వం చిత్తశుద్ధిని వారు శంకిస్తున్నారని ఆయన అన్నారు.

తెలంగాణా పరిస్థితి భరమస్థాయికి చేరినదని, దానిని శాసనసభలో పరిష్కరించడం పార్శ్వవదదని ఆయన అన్నారు.

"రాష్ట్ర భవిష్యత్తు వీడులో నిర్ణయించదగిన స్థితి ఏర్పడినట్లు కన్పిస్తున్నది" అని ఆయన అన్నారు.

ప్రస్తుత చీఫ్ సెక్రటరిని, పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ స్థానం కొత్తవారిని నియమించాలనికూడా ఆయన కోరారు.

గౌహతి, ఏప్రిల్ 23— అస్సాం, నాగభూమిలో అయిదు రోజులపాటు పర్యటించే కార్యక్రమంలో రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసైన్ తేజ్‌పూర్ నుంచి నేటి ఉదయం జోర్హాట్ వచ్చారు.

సీపాలోని నియాంగ్‌జల్లా ప్రధాన కేంద్రం మీదుగా ఆయన నిన్న ప్రయాణించవలసింది వాతావరణం అనుకూలంగా లేనందువల్ల విమాన ప్రయాణం రద్దు చేశారు.

కొయినానగర్‌లో మూడుభూప్రకంపనలు

ఆస్తి, ప్రాణనష్టాలు లేవటి

బొంబాయి, ఏప్రిల్ 24— కొయినా నగర్‌లో నిన్న అల్పస్థాయిలో మూడు భూప్రకంపనాలు వచ్చినట్టుగా నమోదు అయిందని పోలీసు వర్గాలకు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఇందువల్ల ఆస్తి ప్రాణనష్టాలు వాటిల్లలేదని పోలీసులు చెరొకొన్నారు.

మహాత్మా గాంధి మునిమనుమడు

అమెరికన్ నర్సుతో పెళ్ళి

బొంబాయి, ఏప్రిల్ 23—మహాత్మా గాంధి మునిమనుమడు డాక్టర్ కాంతికుమార్ కె. గాంధి ఒక అమెరికన్ నర్సును పెళ్ళి చేసుకొనబోతున్నారు.

గాంధి కుటుంబంలోని వారు విదేశీయ వ్యక్తిని వివాహమాడడం ఇదే ప్రథమం.

డాక్టర్ కాంతికుమార్ గాంధి ఎం. బి. బి ఎస్. ప్యాసి అయి పై చదువుకు అమెరికా వెళ్ళారు.

అక్కడ ఒక ఆస్పత్రిలోని నర్సును ప్రేమించారు. ఇప్పుడు వారి రిజిస్టరుకి పెళ్ళి జరుగుతున్నది. అమెరికాలో జరిగే ఈ వివాహానికి డాక్టర్ కాంతికుమార్ గాంధి తల్లి శ్రీమతి కాంతి గాంధి హాజరుకానున్నది.

చిమేరి చిదిమామిడి తోటలో కార్మికుల మధ్య కొట్లాట జరగగా అయిదుగురు గాయపడినట్టు తెల్లచేరి వార్త.

పిల్లలకు.. పెద్దలకు.. స్త్రీలకు పురుషులకు.. అందరికీ ఆనందం యిచ్చే ఉత్తమ జ్ఞానప్రదాయిత్రం!

బొమ్మలు చెప్పిన కథ

1969 ఏప్రిల్ 24 గురువారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర వైశాఖ శుద్ధ సప్తమి
సప్తమి: వ॥ 12-09 పునర్వసు: ఉ॥ 9-50
వర్జ్యం: సా॥ 6-13 నుంచి 8-30 వరకు

• • •

1969 ఏప్రిల్ 25 శుక్రవారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర వైశాఖ శుద్ధ అష్టమి
అష్టమి: వ॥ 2-15 పుష్యమి: వ॥ 12-31
వర్జ్యం: రా॥ 2-31 నుంచి 4-16 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

డూబ్‌చెక్ తొలగింపు

కమ్యూనిస్టు రాజ్యాలలో ఒకనాటి తప్పు మరొక నాడు ఒప్పు అవుతుంది. ఒకప్పటి దేశద్రోహి మరొకనాటికి దేశభక్తుడు కావచ్చు ఒకప్పటి దేశభక్తుడే ఒకనాటికి దేశద్రోహిగా ఆరోపించడం జరుగుతుంది కూడా.

స్టాలిన్ హయాంలో దేశద్రోహం చేశారని ఆరోపించిన పదిహేడుమంది డాక్టర్లను అరెస్టుచేశారు. ఆ తర్వాత కృశ్చెవ్ పాలనలో వారినే దేశభక్తులని విడుదల చేశారు

అలాగే మార్షల్ టిటోను ఒకప్పుడు కమ్యూనిస్టు ప్రపంచం "సోషలిజానికి ఆశాజ్యోతి" అని ప్రశంసించింది. తమ దేశం కలకాలం రష్యాకు ముడిపదార్థాలను ఎగుమతి చేసే దేశంగానే మిగలరాదని, పారిశ్రామికంగా దాన్ని అభివృద్ధిచేయాలని, తన దేశంలో రష్యా నిర్దేశించిన విధానంలో కాక తమ జాతీయ సంప్రదాయాలకు అనుగుణమైన పద్ధతులలో సోషలిజాన్ని స్థాపించాలని టిటో నిర్ణయించే సరికి ఆయన రష్యా దృష్టిలో "అభివృద్ధి నిరోధకుడు, అమెరికా ఏజెంటు" అయ్యాడు. యుగోస్లావియాలో టిటో ఆధిపత్యానికి స్వస్తి చెప్పాలని, అక్కడ తమ అనుకూల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని రష్యా విశ్వ ప్రయత్నం చేసింది. అయితే, అమెరికా టిటోకు బాసటగా నిలవగా ఆయనను రష్యా ఏమీ చేయలేకపోయింది.

ఇది స్టాలిన్ హయాంలోని సంగతి. "సోషలిజాన్ని చేరుకొనడానికి రష్యన్ మార్గమే కాదు - వివిన్న మార్గాలున్న"వని స్టాలిన్ తరువాత వచ్చిన కృశ్చెవ్ ప్రకటించేసరికి ప్రపంచం ఆ మాటను నమ్మింది. సోషలిస్టు వ్యవస్థ నిర్మాణానికి తమమార్గమే తిరుగులేనిదనే రష్యా వైఖరిలో మార్పు వచ్చిందని ప్రజాస్వామిక ప్రపంచం కూడా సంతృప్తిపడింది. బెడిసిపోయిన మాస్కో-యుగోస్లావ్ సంబంధాలు ఆ ప్రాతిపదికపైనే తిరిగి చక్కబడడం జరిగింది కూడా.

కాని, ఇటీవల చెకొస్లొవాకియాపట్ల రష్యా అనుసరిస్తున్న వైఖరిని చూస్తే, దాని ధోరణి యథాతథంగానే వున్నట్టు స్పష్టమౌతున్నది.

చెకొస్లొవాకియా మొదటి నుంచి ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే రాజ్యం. అందువల్ల, అక్కడ కమ్యూనిజం అమలులోవున్నా దాని లోని నిర్బంధాలు చెక్ ప్రజలకు నచ్చలేదు. నిర్బంధ విధానాన్ని అవలంబిస్తున్న నొవోట్నీ స్థానే చెక్ కమ్యూనిజంలో సంస్కరణలను అమలుజరపగోరిన అలెగ్జాండర్ డూబ్‌చెక్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి అయ్యేసరికి రష్యాకు గంగవెర్రు లెత్తాయి చెకొస్లొవాకియాలో పత్రికలపై విధించిన నిర్బంధాలను డూబ్‌చెక్ సడలించి, ఇతోధిక విమర్శనా స్వాతంత్ర్యాన్ని యిచ్చేసరికి రష్యా సహించలేకపోయింది. ఈ స్వేచ్ఛాప్రియత్వాన్ని ప్రోత్సహిస్తే అది ఇతర కమ్యూనిస్టు రాజ్యాలకు కూడా ప్రాకవచ్చునన్న ఆందోళనతో కడచిన జూన్‌లో సోవియెట్ రష్యా చెకొస్లొవాకియాలోకి తన సాయుధ దళాలను పంపి, తనకు వ్యతిరేకంగా బయలుదేరిన ఉద్యమాన్ని అణచివేయడానికి ప్రయత్నించింది. 1956 లో హంగరీలో కూడా ఇలాగే వ్యవహరించింది.

అటు రష్యాను నొప్పించకుండా, ఇటు తమ ప్రజలు కోరిన సంస్కరణలు అమలుజరుపుతూ డూబ్‌చెక్ చాకచక్యంగా నిర్వహించుకుంటూ వస్తున్నారు. అయినా, ప్రజలలోని సోవియెట్ వ్యతిరేకత నానాటికీ పెరుగుతూనే వున్నది. కడచిన నెలలో ప్రాగ్‌లో తీవ్రస్థాయిలో జరిగిన రష్యా వ్యతిరేక ప్రదర్శనల తర్వాత ఇక డూబ్‌చెక్ చెక్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శిగా వుండడం తగదని రష్యా నిశ్చయించినట్టున్నది.

అందువల్లనే, మొన్న చెక్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి పదవినుంచి డూబ్‌చెక్‌ను తొలగించడం, డాక్టర్ హుజాక్‌ను ఆ స్థానంలో ఎన్నుకోవడం జరిగింది. రష్యా రక్షణమంత్రి గ్రెచ్కో, సోవియెట్ కమ్యూనిస్టు పార్టీకి చెందిన మరొక ఉన్నతాధికారి ప్రాగ్‌కు వచ్చినవెంటనే ఇది జరగడం గమనార్హం. రష్యా కళ్ళు ఇప్పుడు చల్లబడివుండాలి.

సోషలిజం సాధనకు వివిధ మార్గాలు కలవని భావించే టిటోలు, డూబ్‌చెక్‌ల వంటి ప్రజానాయకులు రష్యాకు పనికి రానంతవరకు, నొవోట్నీలు, హుజాక్‌లవంటి వారిపై అది ఆధారపడినంత వరకు సోవియెట్ విధానాలను, చర్యలను ప్రజాస్వామిక ప్రపంచం అసుమానాస్పదంగా చూడక తప్పదు.

కాంగ్రెసు మహాసభకు తంతి, తపాలాశాఖ విపులమైన ఏర్పాట్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23— పరీదాబాద్‌లో జరగనున్న కాంగ్రెసు మహాసభకు వార్తా సౌకర్యాలను కల్పించడానికి తంతి, తపాలాశాఖవారు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

దేశంలోని వివిధ నగరాలకు త్వరగా వార్తలను పంపడానికి పదారు టెలిప్రింటర్, టెలెక్సు సర్క్యూట్లతో ఒక కేంద్రం ఆఫీసును ఏర్పాటు చేస్తున్నారు.

పరీదాబాద్‌కు ట్రంకుకాల్ సౌకర్యాలను కూడా పరిపాలన జేస్తున్నారు. దాదాపు 250 టెలిఫోన్ కనెక్షన్లు నెలకొల్పుతున్నారు.

అంబాలా, బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, జలంధర్, మద్రాసు, న్యూఢిల్లీలకు పదారు టెలిప్రింటర్ సర్క్యూట్లు ఏర్పాటు చేస్తున్నారు. రెండు పబ్లిక్ కాల్ ఆఫీసులు ప్రారంభిస్తున్నారు.

నేపాల్‌లో శ్రీజి.పి. కోయిరాలా విడుదల

ఖట్మండూ, ఏప్రిల్ 23— నేపాల్ మాజీ ప్రధాని శ్రీ బి. పి. కొయిరాలా తమ్ముడు శ్రీ జి. పి. కోయిరాలను స్థానిక అధికారులు మొన్న విడుదల చేశారు.

శ్రీ జి. పి. కోయిరాలను విరాట్ నగర్‌లో రెండు వారాలక్రితం అరెస్టు చేశారు.

"పరస్పరం కలహమాడడాన్ని విడనాడడం అత్యావసరం"

దేశంలో మహాభారతం పునరావృతం కాకుండా చూడాలని శ్రీ మురార్జీ ఉద్బోధ

ఫరీదాబాద్‌లో కాంగ్రెసు ఎగ్జిబిషన్ ప్రారంభం

ఫరీదాబాద్, ఏప్రిల్ 23—

భారత జాతీయ కాంగ్రెసు 72వ మహాసభ సందర్భంలో ఇక్కడ హరియానా కాంగ్రెసు కమిటీ ఏర్పాటుచేసిన పారిశ్రామిక ప్రదర్శనానికి నిన్న ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ ప్రారంభోత్సవం చేశారు.

ఈ ప్రదర్శనం దాదాపు 125 వేల చదరపు అడుగుల ప్రాంతంలో ఏర్పాటైనది. మొత్తం 339 స్టాల్స్ కలవు.

అందులో 300 ఒక్క హరియానాకు చెందినవే. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు కాదీ, గ్రామ పరిశ్రమల కమిషన్, భారత అహార వాణిజ్య సంస్థ, ఉత్తర రైల్వే, రక్షణ సంస్థలు, ఇండియా పండదార్ మిల్లుల సంఘం మున్నగు ఇతర సంస్థలు కూడా ఎగ్జిబిషన్‌లో పాల్గొన్నాయి.

హరియానా స్టాల్స్ రాష్ట్ర పారిశ్రామిక పురోభివృద్ధిని ప్రదర్శిస్తున్నాయి. గాంధి మండపం ఒక ప్రత్యేక ఆకర్షణ. అది మహాత్మాగాంధి జీవితాన్ని హృదయ రంజకంగా ప్రతిపలిస్తుంది.

శ్రీ దేశాయ్ మాట్లాడుతూ, ప్రజలను దారిద్ర్యం నుంచి విముక్తికావించడం ఎంత కష్టసాధ్యమైనప్పటికీ దానికోసం పాటుపడడం కాంగ్రెసు సంస్థ పరమ ధర్మమని అభిప్రాయపడ్డారు.

మహాభారత ఇతిహాసం నుంచి గుణపాఠం నేర్చుకొని, ఒకరితో ఒకరు కలహించుకొనడాన్ని విడనాడాలని, దేశంలో మహాభారతం పునరావృతం కాకుండా చూడాలని శ్రీ మురార్జీ ఉద్బోధించారు.

కడచిన కొన్ని సంవత్సరాలుగా దేశం మహత్తర పురోభివృద్ధిని సాధించిందని, అయితే, దేశం అధోగతి పాలవుతున్నట్టుగా భావించేవాడు కొందరు వుండడం విచారకరమని శ్రీ దేశాయ్ అన్నారు.

కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం

హైదరాబాద్‌నగరానికి వర్తింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 — ప్రస్తుతం సంవత్సరంలోమరినాలుగునగరాలుకలకత్తా, అలహాబాద్, హైదరాబాద్, మీరట్ కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యపథకం క్రిందకువస్తాయి ఈ పథకం ప్రస్తుతం బొంబాయి, ఢిల్లీ నగరాలలో వున్నది అలహాబాద్ నగరంలో గత మాసంలోనే ప్రారంభించారు.

విలేకరుల పట్ల తేజ్‌పూర్‌లో విమాన సిబ్బంది మొటుపైఖరి

దర్యాప్తుకు అస్సాం గవర్నర్ హామీ

తేజ్‌పూర్, ఏప్రిల్ 23 — తేజ్‌పూర్ విమానాశ్రయంలో మీన్న రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ దిగిన సందర్భంలో ఇద్దరు పత్రికా విలేకరులపట్ల మొరటుగా ప్రవర్తించి, ఒకరిపట్ల నుంచి కెమెరాను కొందరు విమానశ్రయం అధికారులు లాక్కొన్నారని చెప్పబడుతున్న పరిస్థితులపై దర్యాప్తు చేయుంటగలనని ప్రజా ప్రతినిధులకు అస్సాం గవర్నర్ శ్రీ బి. కె. నెహ్రూ విన్న హామీ ఇచ్చారు.

తేజ్‌పూర్‌లో పౌరులకు ప్రత్యేక విమానాశ్రయం ఏర్పాటు చేయవలసిందని ప్రతినిధులు గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు.

ఇండో-సోవియెట్ సంబంధాల పటిష్ఠత

పర్యటన తరువాత శ్రీ కుర్బనోవ్ ఆశాభావం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23— ఇండియాలో తన పర్యటన ఇండో-సోవియెట్ సంబంధాలను పటిష్ఠం చేయుగలదని ఉప్ బెక్ మంత్రిమండలి చైర్మన్ శ్రీ ఆర్. కుర్బనోవ్ అభిప్రాయపడ్డారు.

శ్రీ కుర్బనోవ్ నేడు తిరిగి స్వదేశం వెడుతున్నారు.

ప్రధాని ఇందిర ఆహ్వానాన్ని పురస్కరించుకొని శ్రీ కుర్బనోవ్ పతీసమేతంగా ఇండియాలో పర్యటన నిమిత్తం ఇండియాకు వచ్చారు.

అరుగురు సభ్యులు గల ఉప్‌బెక్ ప్రతినిధి వర్గానికి ఆయన నాయకత్వం వహించారు. ఈ ప్రతినిధివర్గం ఢిల్లీ, ఆగ్రా, బొంబాయిలలో పర్యటించి భారత నాయకులను కలుసుకొన్నది.

విన్న పాయింట్రం జరిగిన ఒక విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఇలా అన్నారు.

"అభివృద్ధికి ప్రయోజనమైన పనులు గం గొప్ప దేశం ఇండియా అని మా అభిప్రాయం. పేహితుల్యులైన భారత ప్రజలు తమ జాతీయ ఆర్థిక వ్యవస్థను పెంచుకొనడంలో విజయవంతం కావాలని సోవియెట్ ప్రజలు మనసారా వాంఛిస్తున్నారు"

వార్తలలోని వ్యక్తి

డాక్టర్ హుజాక్

చెకొస్లొవాకియా కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శిగా అలెగ్జాండర్ డూబ్‌చెక్ స్థానంలో ఎన్నికైన డాక్టర్ గుస్తావ్ హుజాక్ ఆ పార్టీ సభ్యులందరికీ పరిచితుడు. ఉద్దండుడు. ప్రతిపక్షాన్ని అణచి అయినవారే అమలులోనికి తెస్తున్నారు. అందువల్ల చెకోస్లొవేకియా అనుసరిస్తున్న విధానాలు మారి ప్రారంభించాయి.

శ్రీ హుజాక్ చెక్ కమ్యూనిస్టు పార్టీలో ఏ పదవికి చేరినా, సెంట్రలు. అయితే, నొవోట్నీ హయాంలో ఈయన కూడా జెయిళ్ళలో ప్రవేశించినవాడే. డూబ్‌చెక్ హయాంలో ఈయన ఉపప్రధానిగా వున్నాడు ఈయన ఇప్పుడు రష్యా తరగతినింది. ఇటీవల ప్రెసిడెంట్ స్వయోడాకు. డూబ్‌చెక్‌కు ఏర్పడిన స్పర్థలలో ఈయన స్వయోడాకు సన్నిహితుడైనాడు. ఈయన

అటు లిబరల్సు, ఇటు స్టాలినిస్టులకు కూడా సన్నిహితుడు. మొన్న ఫెబ్రవరి అరవైన్ అధ్యక్షుడు డూబ్‌చెక్ అనుయాయి అయిన స్వర్కోవిస్కీ ఎన్నిక కాకుండా ఈయన చేయడంలో అప్పటి నుంచి డూబ్‌చెక్‌కు పరిచయం దూరమయ్యాడు. "ప్రజావిరోధియైన దలచుకుంటే ఉప ప్రధానివి తప్పుకో" అన్న వాడుడి ఎంత వాస్తవమైనదో ఈయన మరొకసారి నిరూపించాడు.

హుజాక్ కార్మికుడుగా తన జీవితాన్ని ప్రారంభించలేదు, ఆయన ఒక చెక్ యూనివర్సిటీ నుంచి ఎల్. ఎల్. డి, డిగ్రీ తీసుకున్నారు. లాయర్‌గా జీవితాన్ని ప్రారంభించారు. 1930 ప్రాంతాలలో ఆయన కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. 1944 చెకొస్లొవాకియాలో నాజీ వ్యతిరేక కొద్యమాన్ని ప్రారంభించడంలో ఆయనకు పేరు ప్రఖ్యాతులు వచ్చాయి. 1951 వరకు శ్రీ హుజాక్ కమ్యూనిస్టు పార్టీలో పెక్కు ఉన్నత పదవులను నిర్వహించారు.

డాక్టర్ హుజాక్ అవివాహితుడని చెప్పాలి. కారణం జ్ఞానకం లేదుగాని, 1954 లో చెక్ ప్రభుత్వం ఆయనకు యావజ్జీవ కారాగార వాస శిక్ష విధించిన, 1960 లో ఆయన విడుదల చేయబడ్డారు.

డాక్టర్ హుజాక్ వయస్సు-సుమారు 55 సం॥ తొమ్మిది సంవత్సరాలు పెద్దలకి సంవత్సరాలు.

—టి

"చతుర్థ ప్రణాళికను తిరిగి రూపొందించాలి"

ప్రజల కోర్కెలను సఫలం చేయడానికి అట్టి చర్య అవసరమని జనసంఘం కార్యవర్గం తీర్మానం

బొంబాయి, ఏప్రిల్ 23—

చతుర్థ ప్రణాళిక ప్రజావసరాలను తీర్చాలంటే దాన్ని తిరిగి రూపొందించాలని భారతీయ జనసంఘం కార్యవర్గం ప్రణాళికా సంఘానికి, కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ నిన్న ఇక్కడ తీర్మానం చేసింది. ఈ కార్యవర్గ సమావేశం రెండు రోజులపాటు జరుగుతుంది.

రవీంద్ర పరోవర్ సంఘటనపై పార్లమాజీ అధ్యక్షుడు శ్రీ డి. పి. ఘోష్ సమర్పించిన నివేదికను కూడా కార్యవర్గం ఆమోదించింది.

రవీంద్ర పరోవర్ స్టేడియంలో కాబోయే ముందే అనుకొని తెంపరితనంతో జరిపివేట్టవని ఆ నివేదిక పేర్కొన్నది.

ఈ సమావేశానికి శ్రీ వాజ్‌పాయ్ అధ్యక్షత వహించారు.

ప్రజలలో చైతన్యత, విజ్ఞానాలను కలిగించవలసిన ఆర్థిక ప్రాణ పునః ప్రతిష్ఠను చేసే ప్రయత్నాలు సఫలంకావని చతుర్థ ప్రణాళికపై ఆమోదించిన తీర్మానంలో వుంది.

ప్రణాళిక విషయంగా స్వదేశీయమైనదే కావాలని ఆ తీర్మానం పేర్కొన్నది.

అందులో ఇంకా ఇలా వుంది.

"ఇందులోపం వృథా వ్యయాన్ని అరికట్టేందుకు క్రియాత్మక పరిశీలన అవసరం.

"బోగస్ లాభ, దర్పం, అనవసరంగా అరిమానులవల్ల వ్యయం, ప్రాచుర్యాలపై పెట్టే ఖర్చులను అరికట్టడానికి ప్రభుత్వమే ఆదర్శప్రాయం కావాలి.

"ఈ అత్యవసరమైనవిషయంలో ప్రణాళికాసంఘం పరామర్శించినట్టు కన్పించదు.

"కార్యవర్గం ఆమోదించిన ఈ తీర్మానాన్ని 26 వ తేదీన ఇక్కడ జరిగే భారతీయ జనసంఘం బహిరంగ సభలో సమర్పిస్తాం.

"రోడ్డవారగానూ పార్లమెంటుకు సమర్పించబడిన చతుర్థ ప్రణాళిక ముసాయిదా మూడు సంవత్సరాల క్రితమే ప్రణాళిక రద్దు అయి ప్రణాళికా సంఘం పునర్నిర్మాణం జరిగిన సందర్భంలో ఆశించిన విధంగా మార్పు ఈ ప్రణాళిక లేదు.

"మాటలతో హామీలు ఇచ్చి, వట్టి మాటలు చెప్పినా ఈ చతుర్థ ప్రణాళికలో కడచిన మూడు ప్రణాళికలలో అనుసరించిన మూస నమూనాలను పాత ఆలోచనలను వదలకపోయారు, లేక వదలడానికి ఇష్టంకాకనో అనుసరిండడం జరిగింది

"మన ఆర్థిక అవ్యవస్థకు చైనా-పాకిస్తాన్‌లతో యుద్ధాలలేక వరుసగా రెండేళ్ళ నుంచి కరవు కాటకాలని చతుర్థ ప్రణాళిక ముసాయిదాలో పేర్కొన్నట్టుగానే చెప్పుకొంటే అత్యవసర కాగలదని జనసంఘం భావిస్తున్నది.

కార్యవర్గర ఆమోదించిన తీర్మానంలో ఇంకా ఇలా వుంది:

"ఈ యుద్ధ పునరావృతనలో పరిశీలిస్తే వివాదాస్పదమైన ఈ ఆర్థిక పరిస్థితికి కడచిన పద్దెనిమిదేళ్ళలో మనం అవలంబించిన విధానాలేనని నిర్ణయించవచ్చును.

"చతుర్థ ప్రణాళిక వనరుల ప్రాతిపదికపై రూపొందించినట్టిది కాదని. కడచిన ప్రణాళికలో చేసిన తప్పు అదేనని, తిరిగి దానినే చేస్తున్నామని ఆ తీర్మానం పేర్కొన్నారు.

"పూర్వం ఎంత విషాదకరమైన అనుభవాలను పొందినా తిరిగి ఈ అయిదేళ్ళలోను 3730 కోట్ల రూపాయల విదేశ సహాయాన్ని ఆశిస్తున్నట్టు ముసాయిదాలో వుంది.

"ప్రణాళికలో వ్యవసాయానికి ప్రాముఖ్యత ఇచ్చినట్టు చెప్పబడుతున్నా దానికి ఇందు నిమిత్తం 15.6 శాతం మాత్రమే కేటాయించారు. పరిశ్రమలు, లోహాలకు 23.4 శాతం ఇచ్చారు.

రవీంద్ర పరోవర్ విషాద సంఘటనకు కారణభూతమైన కుట్ర బయటపడడానికి రాష్ట్రప్రభుత్వం విడుమించిన దర్యాప్తు సంఘం నివేదికను ప్రధాన మంత్రి, హోంమంత్రి శ్రీ జ్యోతిబసు రాజీనామా ఇవ్వాలని కూడా కార్యవర్గం కోరింది.

ఈ సంఘటనపై జనసంఘం ఆవగాహన బృందం కార్యవర్గానికి ఒక నివేదికను సమర్పించింది.

ఏప్రిల్ అడున్న న్యాయ విచారణ జరుగగలదన్న ప్రకటన జరిగిన తరువాతకూడా, పోలీసులపై జరిగినదాడుల సంఘటనలు 'కృత్రిమంగా సృష్టించబడినవి' అని శ్రీ జ్యోతిబసు వ్యాఖ్యానించారని హోంమంత్రి పైఖరి ఇలా వుంటే జరిగే దర్యాప్తు నవ్వులాటకాగలదని ఆ నివేదికలో పేర్కొన్నారు.

కేవలం వివేకరహితమని నిజలింగప్ప వ్యాఖ్య

పార్టీని పటిష్ఠం చేయడాన్ని గురించి ఆలోచించడం సముచితమని ఢిల్లీ పత్రికా గోష్ఠిలో కాంగ్రెసు అధ్యక్షుని వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23—

1972 ఎన్నికలలో సిద్ధించగల ఫలితాలదృష్ట్యా ఒకే ధృక్పథం గల ఇతర పక్షాలతో కలిసి మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కాంగ్రెసు పార్టీ సంసిద్ధం కావాలని కొందరు పార్టీ సభ్యులు పదేపదే చెప్పడంపట్ల నిన్న కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప విచారం వెలిబుచ్చారు.

శ్రీ నిజలింగప్ప విలేకరులతో మాట్లాడుతూ ఇలా అన్నారు:

"మిశ్రమ ప్రభుత్వం కావాలనే వివేకరహితమైన మాటలను నేను అర్థం చేసుకోనజాలను. పార్టీని మరింత శక్తివంతం చేయడాన్ని గురించి వారు ఎందుకు ఆలోచించరు? ప్రజల ముందుకు వెళ్ళి ఎన్నికలలో విజయాన్ని పొందడానికి ఏదిఅవసరమో దాన్ని పొందిందడాన్ని గురించి వారు ఎందుకు ఆలోచించరు?"

సంయుక్త సోషలిస్టు, ప్రజా సోషలిస్టు పార్టీలతో కలసి మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తూ మూడు రాజకీయ వ్యూహం పై శ్రీ ఎస్. ఎస్. మిశ్రా చేసిన ప్రకటనను తన దృష్టికి తీసుకొచ్చినా, మిశ్రమ ప్రభుత్వాలకు తాను వ్యతిరేకిని కానని, అయితే, అవసరమైన సమయం మాత్రమే వాటిని ఏర్పరచుకొనాలని శ్రీ నిజలింగప్ప బదులు చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ప్రజాస్వామ్యంలోను, మత ప్రమేయం లేని రాజ్యాంగంలోను విశ్వాసంకల పార్టీలలోనే అట్టి ఏర్పాటు పార్యం కాగలదు. అయితే, 1972లో ఏమి జరగగలదో ఊహించుకొని, దాని దృష్ట్యా మిశ్రమ ప్రభుత్వాలు ఏర్పరచుకొనాలని కొందరు మాట్లాడుతున్నట్టుగా మనము వాటిగురించి మాట్లాడగలమా?

"కాంగ్రెసు పార్టీ ఎన్నికలలో సమైక్యంగా పోరాడిన పక్షంలో పెజారిటీని పొందగలదని నా విశ్వాసం. పార్టీ అగ్రపాయిలో గాని, దిగువస్థాయిలో గాని ఎట్టి చీలికలు లేవు."

రక్షణపాటవం పెంపుదలకు ఇతోధిక కృషి

లోకసభలో మాజీ ఉపమంత్రి డాక్టరు రాజు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23— ఆయుధోత్పత్తి విషయంలో ఇండియా ఎదుర్కొంటున్న విశ్వసనీయతపట్ల మొన్న లోకసభలో స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ ఎస్. కె. బసూరియా ఆందోళన వెలిబుచ్చారు.

ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా దేశాన్ని అయిదు సంవత్సరం చేయడానికి విదేశ సహాయాన్ని పొందడం తప్ప మార్గాంతరం లేదని ఆయన సూచించారు.

రక్షణ మంత్రిత్వ శాఖ బడ్జెట్టు పద్దులపై చర్చను ప్రారంభిస్తూ, అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు మన ఆయుధావసరాలకోసం ఏవో ఒకటి, రెండు దేశాలపై ఆధారపడడం సమంజసం కాదని, ఆ విషయంగా మన ఆధారపడిన విషయంలో ఎన్ని చిక్కులను ఎదుర్కొనవలసి రాగలదో గతానుభవం స్పష్టంచేస్తున్నదని ఆయన అన్నారు.

రక్షణోత్పత్తిని పెంపొందించడానికి అందెవారిగా అమలుపరచడానికి వీలైన కార్యక్రమాన్ని రూపొందించాలని ఆయన కోరారు.

డాక్టరు డి. ఎస్. రాజు అభిప్రాయం

రక్షణోత్పత్తి శాఖ మాజీ ఉపమంత్రి డాక్టర్ డి. ఎస్. రాజు (కాంగ్రెసు) తనవల్ల శక్తుత్వంగల పొరుగు దేశాల నుంచి ఇండియా ఎదుర్కొంటున్న ప్రమాదాల దృష్ట్యా రక్షణకు కేటాయించిన నిధులు చాలా స్వల్పమని అన్నారు.

ఆంతరంగిక సమస్యలనుంచి తెప్పరిల్లి సోవియెట్ యూనియన్‌తోగల వివాదాన్ని తేల్చుకొన్న వెంటనే చైనా తిరిగి ఇండియాపట్ల తన శత్రుత వైపు ఖరిని ప్రదర్శించగలదని తాను భావిస్తున్నట్టు డాక్టర్ రాజు తెలిపారు.

ఆయుధాలలో పెరాక రవాణా విమానాల విషయంలోకూడా ప్రస్తుత కొదనీయ స్థితిని తొలగించడానికి తగుదర్యలను తీసికొనాలని ఆయన కోరారు. ప్రపంచంలోని అన్ని దేశాలు తమ సేనలను తరలించడానికి రైళ్ళు, రోడ్డు రవాణాల మీదకంటె విమానాలపై ఎక్కువగా ఆధారపడుతున్నవని డాక్టర్ రాజు చెప్పారు.

హెలికాప్టర్లను, జలాంతర్గాములను ఎక్కువగా సమకూర్చుకొనాలని, పాతబడిపోయిన నౌకలస్థానే కొత్తవాటిని చేకరించాలని ఆయన సూచించారు.

అణ్వస్త్ర యుద్ధానికి చైనా సన్నాహాలు జరుపుతున్నదని తెల్పుతూ, పౌరరక్షణ కృషికి ఇతోధిక ప్రాధాన్యమివ్వాలని డాక్టర్ రాజు సూచించారు.

దేశంలో పరిహద్దులకు దూరంగావున్న తగిన ప్రాంతంలో ప్రత్యామ్నాయమైన రాజధానిని ఏర్పాటు చేసికొనే విషయాన్ని గురించి పరిశీలించడం అవసరమని ఆయన సూచించారు.

"1972 ఎన్నికలలో సిద్ధించగల ఫలితాలదృష్ట్యా మిశ్రమ ప్రభుత్వం"

జనసంఘం, బి.కె.డి, స్వతంత్ర పార్టీల విలీనం

భారతీయ క్రాంతిదళ్ నాయకుని వెల్లడి

జైపూర్, ఏప్రిల్ 23— జనసంఘం, భారతీయ క్రాంతిదళ్, స్వతంత్రపార్టీలను కలిపి విస్తృత ప్రాతిపదికగల పార్టీగా చేసే ప్రయత్నం ఒకటి కలదని బి. కె. డి, కోశాధికారి, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం, ఎస్. ఒబెరాయ్ విన్న ఇక్కడ అన్నారు.

భారతీయ క్రాంతిదళ్ విలీనం కోడుతున్నదని ఆయన వివరించారు.

ఈ విషయంపై బి. కె. డి, అధ్యక్షులు శ్రీ చరణ్‌సింగ్ ఇటీవల జనసంఘం, స్వతంత్ర పార్టీ నాయకులతో లాంఛనప్రాయమైన చర్చలు జరిపారని, అంతేకాక గ్వాలియర్ రాజమాతతోను వి. యన్. వి. లోను చర్చించినట్టు శ్రీ ఒబెరాయ్ పేర్కొన్నారు.

ఎస్. ఎస్. పి.తో కూడా మంతనాలు జరిగినవా అని అడుగగా "ఇంత వరకు లేదు" అని ఆయన సమాధానం ఇచ్చారు.

ఈ సమస్యపై త్వరలో నిర్ణయం రాగలదని తాను ఆశిస్తున్నట్టు బి. కె. డి. నాయకుడు చెప్పారు.

కౌలికట్ ప్రాంతంలో పెనుతుపాను

ఒకరి దుర్మరణం: ఆరుగురికి గాయాలు

కౌలికట్, ఏప్రిల్ 23— కౌలికట్‌కు ఉత్తరంగా కొండ ప్రాంతాలలోను, కొస్తా ప్రాంతంలోను మొన్న వీచిన పెనుతుపాను మూలంగాను, భారీ వర్షాల మూలంగాను ఒకవ్యక్తి చనిపోయినట్టు, సుమారు ఆరుగురు గాయపడినట్టు మొన్న ఇక్కడకు అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది. కనీసం నూరు పాకలు కూలిపోయాయి.

చెరమ్నాడు, కక్కూర్, తిరువంబాడి, కక్కాయం, కాయన్నగ్రామాలలో వందలాది కొబ్బరిచెట్లు కూలిపోయాయి. కొన్ని గంటలపాటు ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. కొన్ని ప్రాంతాలలో కమ్యూనికేషన్లకు కూడా అంతరాయం కలిగింది.

కక్కాయం అనకట్ట సమీపంలో అని స్టేటు ఇంజనీరు కార్యాలయంలోని కొంత భాగం కొట్టుకుపోయింది.

తిరువంబాడిలో రెండు చర్చిల కప్పులు దెబ్బతిన్నాయి. అనేక ఇండ్లపై పెంకులు కొట్టుకుపోయాయి.

తూర్పుపాకిస్తాన్ తుపానులో మొత్తం 726 మంది మృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23— తూర్పు పాకిస్తాన్ గత వారంలో సంభవించిన తుపానులో మృతుల సంఖ్య 762 కు పెరిగినట్టు పాకిస్తాన్ రేడియో తెలియచేసింది.

ఒక్కరాత్రిలోనే నాలుగువందల మందికి పైగా మరణించారని ఆ రేడియో పేర్కొన్నది.

జనవాక్కు

రామలింగరాజుగారి ఉవాచ

ఏప్రిల్ 19 వ తేదీన పాత గన్నవరంలో ప్రసంగిస్తూ మంత్రి శ్రీ ఆర్. రామలింగరాజుగారు "ఈనాడు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని అందరూ, అంటే అన్ని ప్రాంతాలవారు పొమ్మని అంటున్నారంటే అయన ఎవరిపట్ల పక్షపాతం ప్రదర్శించలేదని నిదర్శనం" అనివినతీత వ్యాఖ్యానం చేశారు.

"ఈ తొలకలెన సక్కుల అలరివల్ల విశాలాంధ్ర చీలిపోదు" అని ఉవాచ కూడా రామలింగరాజుగారిది.

మంత్రిగారివంటి లౌకికులు చెప్పిన మాటలను కాదనడం కొంత సాహసమే అవుతుంది కాని, ఒక్కవిషయం. బ్రహ్మానందరెడ్డిగారు ఎవరిపట్లా పక్షపాతం లేకుండా వ్యవహరించడం విశదమైతే ఇటీవల అయనే తెలంగాణా విషయంలో కొన్ని పొరపాట్లు జరిగిన మాట వాస్తవమే అని ఎలా అన్నారు?

ముఖ్యమంత్రిగారు స్వర్గధామంగా పదవి వదిలి పెడితే ఎంతో అందంగా హుందాగా వుండేది అయనవట్ల సవిప్రాయం పడిపోకుండా కొంతయినా నిలిచేది.

—ఈదుపల్లి వెంకటేశ్వరరావు,
ఏలూరు.

పదవ తరగతి పరీక్షాపత్రం

ప్రభుత్వంవారు జరుపుతున్న పదవతరగతి పరీక్ష పత్రాలలో సామాన్య శాస్త్రానికి చెందిన పరీక్ష పత్రం మొదటిదానిలో మెగ్నీషియంను దానిభేదం నుంచి వేర్లు సంగ్రహిస్తారు. అని ఇచ్చారు. ఈ ప్రశ్నకులయిదు మార్కులు.

సోడియం

1972 ఎన్నికల తరువాత కేంద్రంలో కాంగ్రెస్ మెజారిటీ

తగ్గవచ్చునని రాజకీయ, ఆర్థిక వ్యూహాల పరిశీలనపై శ్రీ మిశ్రా అంచనా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23— కేంద్రంలో 1972 ఎన్నికల తరువాత కాంగ్రెసు పార్టీ మెజారిటీ తగ్గే అవకాశాలు వుండడమేకాదు; సంభవం కూడానని ఎ. ఐ. సి. సి. రాజకీయ, ఆర్థిక, సాంఘిక వ్యూహాల కమిటీ సభ్యుడు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా వెల్లడించారు.

1962 ఎన్నికలలో 75 శాతం వున్న కాంగ్రెస్ బలం 1967 ఎన్నికల నాటికి 54 శాతానికి తగ్గింది. ఇది 1972 నాటికి మరొక అయిదు శాతంమేరగా తగ్గే అవకాశం వున్నదా వున్నట్టయితే ఎన్నికల ఫలితాలు తెలుపుతున్నాయి. ఇటువంటి పరిస్థితులలో 1972 ఎన్నికల తరువాత కేంద్రంలో కాంగ్రెస్ మెజారిటీ తగ్గడం మూవనప్రాయమే కాదు; సంభవం కావచ్చునని శ్రీ మిశ్రా అన్నారు.

అయన రాజకీయ వ్యూహంపై ఒక "నోట్" సమర్పిస్తూ, ఇది ప్రధానాలను అనుసరించిన ఎడంలో 1972లో కాంగ్రెస్ మెజారిటీ తగ్గితే ఆశ్చర్యపడినవరం లేదని అన్నారు.

"కాంగ్రెసుకు ప్రత్యామ్నాయమైన పార్టీ జాతీయ స్థాయిలో దరిదాపులలో ఎక్కడా కనుపడడం లేదు. ఒకవేళ ముందు దేశానికి మంచికాలం రాబోవచ్చు లేదు" అని అయన అన్నారు.

భవిష్యత్తులో పెక్కు సంవత్సరాల పాటు రాష్ట్రాలలోను, బహుశా కేంద్రంలో కూడా ఏ ఒక్క పార్టీ వారి మెజారిటీ సాధించలేదు. అందువల్ల ప్రతి పార్టీతోనే పొత్తు కలపగల వారిలను వెతుక్కోవాలి. లేకపోతే ఇతర పార్టీల ప్రభావం మూలంగా తన అస్తిత్వాన్నే అది కోల్పోయేటట్టు ప్రమాదం వుంటుంది.

ప్రస్తుతం ఉత్తర బెంగాల్, కేరళ, పంజాబ్‌లలో వున్న యునైటెడ్ ఫ్రంటులతో పాటు మిశ్రమ మంత్రివర్గ విధానం దేశంలో రూపొందుతున్నది. కాంగ్రెస్ ప్రాంతీయ వర్గాలతో కలవడం మూలంగా ఇటీ ఎదిస్థితి ఏర్పడుతున్నది

దీనివల్ల జాతీయ పక్షాలు ముఖ్యంగా వామపక్షాలు ఒకే పక్షంగా ఏర్పడి అవకాశం వున్నది. ఇటువంటి విధానం, కాంగ్రెస్ వ్యవస్థాపాన్ని చెదరగొట్టడమే కాక ప్రాంతీయ పక్షాల పెరుగుదలకు దోహదం చేయవచ్చు. తత్ఫలితంగా కాంగ్రెస్ జాతీయ పక్షమైన్య కృషి బలహీనపడవచ్చునని శ్రీ మిశ్రా అన్నారు.

ఒకే విధానం కలిగిన పోటీపడ్డ వర్గాలు, ఇందిరా పెండెంట్లు పొత్తు ఒక మంచిమార్గం కావచ్చునని శ్రీ మిశ్రా అభిప్రాయపడుతున్నారు.

ఇది సాంఘిక, ఆర్థికాభివృద్ధికి దోహదంచేయడమేకాక డెమోక్రాటిక్ సోషలిజం అనబడే కొత్తపార్టీ ఆవిర్భావానికి ఇది దోహదంచేసే అవకాశాలున్నాయని అయన వివరించారు.

కాంగ్రెస్, ఎస్.ఎస్ ఏ. ఏ.ఎస్.ఏ ఇందిరా పెండెంట్లుతో ఈ పొత్తు సాధ్యంకావచ్చునని అయన తెలుపుతున్నారు.

డి. ఎమ్. కె వంటి ప్రాంతీయ పక్షముతో పొత్తు కుదుర్చుకోవడమనే విషయం స్థానిక పరిస్థితులను పరిశీలించి నిర్ణయించవలసినట్టిదని అయన అన్నారు.

1972 ఎన్నికలలో దిల్లు ప్రధానపాత్ర వహించవచ్చునని శ్రీ మిశ్రా చెప్పారు.

కొన్ని ప్రాంతాలకు రాష్ట్ర ప్రతిపత్తి ఇవ్వవచ్చునని అయన సూచించారు. చిన్న రాష్ట్రాలు కేంద్రం బలపడడానికి దారితీయవచ్చునని అయన చెప్పారు.

పార్టీ మార్పిడి గురించి ప్రస్తావించి, పార్టీ మారిన వ్యక్తి తన పదవికి రాజీనామా చేసి, తిరిగి ఎన్నికకు నిలవాలన్న చట్టబద్ధమైన నిబంధన వుండాలని అయన అన్నారు.

ప్రధాని గాంధి హైదరాబాద్ సందర్శన

తెలంగాణా పరిస్థితి పరిశీలనకు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21— తెలంగాణా పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికి ప్రధాని ఇందిరా గాంధి రెండు రోజులపాటు హైదరాబాద్ సందర్శించవచ్చు.

ఆమె వచ్చేనెల ఒకటవ తేదీన హైదరాబాద్ సందర్శించవచ్చునని తెలుస్తున్నది.

వివిధ రాజకీయపక్షాల నాయకులతో ఆమె సంప్రతింపులు జరుపుతారు.

మే మూడవతేదీ ఆమె రాజస్థాన్‌లో దుర్భిక్షప్రాంతాల పరిశీలనకు వెడతారు.

సికిందరాబాద్‌లో పోలీసుచే గాలింపు కాల్పులు

ప్రదర్శకులను చెదరగొట్టే నిమిత్తం

హైదరాబాద్, ఏప్రిల్ 22— నేటి సాయంత్రం సికిందరాబాద్‌లోని వీరాపూర్ మండి ప్రాంతంలో 60 మంది ప్రదర్శకులు ఊరేగింపు జరపడానికి ప్రయత్నించి పోలీసులపై రాళ్ళు రువ్వగా ప్రదర్శకులను చెదరగొట్టే ఒక పోలీసు కానిస్టేబుల్ గాలిలోకి కాల్పులు జరిపినట్టు తెలుస్తున్నది

ఘటన గురించి పత్రికా విలేకరులు ఒక సీనియర్ పోలీస్ అధికారిని అడుగగా "మాకు ఏమీ తెలియదు" అని చెప్పారు.

ఆ ప్రాంతంలో పర్యటించిన పత్రికా విలేకరులకు కానిస్టేబుల్ గాలిలోకి కాల్పులు జరిపట్టు అక్కడి దుకాణాల యజమానులు, విద్యార్థులు చెప్పారు.

ప్రాంతీయ వనరుల అభివృద్ధి

తెలంగాణా సమస్యకు పరిష్కారమార్గమని శ్రీ ప్రభాకర్ జీ వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 22— తెలంగాణాలో ప్రాంతీయ వనరుల అభివృద్ధి పరచడం తెలంగాణా సమస్యకు చక్కని పరిష్కార మార్గమని పర్యోదయ వాయకులు శ్రీ ప్రభాకర్ జీ చెప్పారు.

ఒక ప్రకటన చేస్తూ పెద్ద మనుషులు ఒప్పందం అమలు గాని, ప్రాంతీయ ప్రతిపత్తిగాని, ప్రత్యేక తెలంగాణాగాని సమస్యకు శాశ్వత పరిష్కారం కాజాలవని అయన స్పష్టంచేశారు.

"ప్రస్తుత సంక్షోభానికి పేదరికం, నిరుద్యోగం మూల కారణాలు. వనరులను సమతాళికాబద్ధంగా వినియోగించుకొనడమే దానికి పరిష్కారమార్గం తెలంగాణా ఉద్యమం మొత్తం దేశానికి కనువిప్పు కలిగించింది ఒక రాష్ట్రంలో పేదరికం, ఆకలి వుంటే అది దేశం మొత్తానికి ప్రమాదకరమని అది స్పష్టంచేసింది."

రాజ్యసభ సభ్యుడు శ్రీ చటర్జీ మృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 — రాజ్యసభ కాంగ్రెసు సభ్యుడు శ్రీ తోగేష్ చంద్ర చటర్జీ నేడిక్కడ మరణించారు

అయన కొంతకాలంగా అస్వస్థులుగా వున్నారు. అయన వయస్సు 74 సంవత్సరాలు.

శ్రీ చటర్జీ ప్రఖ్యాత విప్లవకారుడు. స్వాతంత్ర్యోద్యమంలో పెక్కు సార్లు జైలుకు వెళ్ళారు.

1956 మంచి అయన రాజ్యసభలో సభ్యులుగా వుంటున్నారు.

ఇరాన్ సైనిక దళాల అసమత్త స్థితి

టెహరాన్, ఏప్రిల్ 23— ఇరాన్ తన సైనిక దళాలు 24 గంటలు అప్రమత్తంగా వుండాలని ఆదేశించింది.

టాంబరమ, శతఘ్నులను కీలక స్థానాలలో వుంచారు.

ముంచుకొచ్చిన మృత్యువు

కలకత్తా, ఏప్రిల్ 22 — గత రాత్రి హౌరాలోని కమాన్ ప్రమాదంలో మరణించిన 40 మంది ప్రయాణీకులలోను 11 మంది మొదట పేరొక విమానంలో వెళ్ళడానికి బుక్ చేసుకున్నారని ఆ విమానం రద్దుకావడంవల్ల ప్రమాదానికి గురిఅయిన బోగికి విమానంలో ఎక్కినట్లు తెలుస్తున్నది

వీరిలో ఒక ఎనిమిదేళ్ళ కూడా వున్నది.

రక్షణ శాఖ భద్రతా దళాల ఉద్యోగులపై అరెస్టు వారెంటు

వ్యతిరేకిస్తూ కలకత్తా హైకోర్టులో అధికారుల పిటిషన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22— ఈ నెల ఎనిమిదవ తేదీ కాశీపూర్ సంఘటనతో సంబంధం కలదన్న అభియోగంపై రక్షణ భద్రతా దళాల ఉద్యోగులను ముగ్గురిని అరెస్టు చేయాలన్న మెజిస్ట్రేటు వారంటును వ్యతిరేకంగా సైనిక అధికారులు కలకత్తా హైకోర్టులో ఒక పిటిషన్ పెటినట్లు రక్షణ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ లోక్‌సభలో చెప్పారు.

ఈ పిటిషన్‌పై వరిశీలన నేడు జరుగవచ్చునని అయన చెప్పారు.

కోర్టు ఉత్తరువు, దానిపై ప్రభుత్వం తర్వ గురించి శ్రీ ఎస్.ఎమ్ చెట్టి (కమ్యూనిస్టు) ఇరువురు తెచ్చిన వాయిదా తీర్మానానికి సమాధానం చెబుతూ అయన ఒక ప్రకటన చేశారు.

ముగ్గురు ఉద్యోగులను ఇండియన్ పీనల్ కోడ్ 302, 307 సెక్షన్ల కింద అరెస్టు చేసి కోర్టుకు తీసుకురావాలని పిల్లా పోలీసు కోరు మేజిస్ట్రేట్ కలకత్తా ఉప్పాంతం కమాండర్‌కు అరెస్టు వారంటు పంపాం.

షోకాజ్ నోటీసు

ఏప్రిల్ 16వ తేదీన ముగ్గురు భద్రతా దళాల ఉద్యోగులపై ఇచ్చిన అరెస్టు వారంటులను ఎందుకు రద్దు చేయరాదో కారణాలు వివరించాలని కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎస్. సి. తుల్సిదార్ పత్రికా బెంగాలీ ప్రభుత్వానికి నోటీసు ఇచ్చారట.

తూర్పు గోదావరిలో హౌస్ నంబరింగ్ స్కీము

అమలుకు జిల్లా కలెక్టరు అధ్యక్షతన కమిటీ నియామకం

కాకినాడ, ఏప్రిల్ 23—తూర్పు గోదావరి జిల్లాలో పర్మనెంట్ హౌస్ నంబరింగ్ పథకాన్ని అమలు పరచడానికి జిల్లా స్థాయిలో ఒక సంఘం ఏర్పడింది.

ఈ సంఘానికి జిల్లా కలెక్టరు అధ్యక్షులుగాను, జిల్లా పరిషత్తు కార్యదర్శి, పురపాలక సంఘాల కార్యదర్శులు, పంచాయితీ సమితుల బి.డి.ఓ.లు, గ్రామ పంచాయతీల కార్యనిర్వహణాధికారులు, రైల్వే కాలనీ ప్రతినిధి సభ్యులుగాను వ్యవహరిస్తారు.

ఇళ్ళకు నెంబరు వేయడం పెట్టడం వీధులకు పేర్లు పెట్టడం ఈ పథకం ఉద్దేశ్యం.

విజయవాడలో శ్రీ త్యాగరాజస్వామి ఉత్సవాల సందర్భంగా జరిగిన ఊరేగింపు

విజయవాడలో శ్రీ త్యాగరాజ క్షేత్రం

నిర్మాణానికి సన్నాహాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయవాడ, ఏప్రిల్ 23— భక్తి సాధనకు సంగీతం ఉపకరిస్తుందని, నాద బ్రహ్మోపాసనవల్ల ముక్తి కూడా లభ్యం కాగలదని శ్రీ త్యాగరాజస్వామి 202 వ జయంతి ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ కేంద్ర సంగీత నాటక అకాడెమీ కార్యదర్శి పద్మశ్రీ డాక్టర్ వి. రాఘవన్ విన్న సాయంత్రం ఇక్కడ తెలియచేశారు.

శ్రీ త్యాగరాజస్వామి నివసించే గృహాన్ని కాని, అక్కడి ఆరాధనను జరుపుకునే కర్ణిని సమకూర్చడం జరిగిందని అయన చెప్పారు.

త్యాగరాజస్వామి కర్ణాటక సంగీతానికి మార్గదర్శి అన్నారు. కర్ణాటక సంగీతం ద్వారా ఒకప్రాంతంవారు మరొకప్రాంతం వారిని అర్థంచేసుకొనడానికి వీలుపడునని, అయన జయంతి ఉత్సవాలు అందుకు దోహదమేయగలవని శ్రీ రాఘవన్ అన్నారు.

సమావేశానికి కర్ణాటక పోలీస్ సూపరింటెండెంటు శ్రీ ఆర్. ప్రభాకరరావు అధ్యక్షత వహిస్తూ, శ్రీ త్యాగరాజస్వామివల్ల కర్ణాటక సంగీతం దక్షిణ భారతదేశంలో అభివృద్ధి చెందిందని అన్నారు. ఉత్సవాలలో సంగీత విద్వాంసులు పాల్గొనాలని అన్నారు.

తొలుత త్యాగరాజ జయంతి ఉత్సవాల కన్వీనరు శ్రీ కె. వి. సుబ్బారావు స్వాగతోపన్యాసం చేస్తూ, విజయవాడలో శ్రీ త్యాగరాజస్వామి మందిరాన్ని విస్మరించి ఆ ప్రదేశాన్ని యాత్రాస్థలంగా రూపొందించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని వెల్లడించారు.

శ్రీ పాతూరి సుబ్రహ్మణ్యరావు కృతి తత్వం అనే అంశం మీద ప్రసంగించారు.

శ్రీ త్యాగరాజస్వామి 202 వ జయంతి ఉత్సవాలు భారత మహిళా మండలి ఆవరణలో విన్న ఉదయం నుంచి ప్రారంభమయాయి.

ఉదయం ఆరుగంటలకు మహిళామండలి నుంచి స్వామి ఊరేగింపు జరిగినది. అనంతరం పూజను నిర్వహించారు.

ఉదయం ఎనిమిది గంటల నుంచి పంచరత్న బృందగానం నాదస్వరగానం జరిగినవి.

సాయంత్రం శ్రీ మంగళంపల్లి బాల మురళీకృష్ణ, శ్రీ ఎస్. ఎస్. శ్రీనివాసన్ వయలిన్ గానకచేరీ జరిగింది. సహాయ కార్యదర్శి అభినందనలు తెలియచేశారు.

'అస్పృశ్యతా దురాచారం కొనసాగడం విచారకరం'

తిరుపతి సర్వసేవాసంఘం మహాసభలో మంత్రి శ్రీ తిమ్మారెడ్డి అభిభాషణ

తిరుపతి, ఏప్రిల్ 23—

అస్పృశ్యతను పోలిన సాంఘిక దురాచారాలు ఇంకా సంపూర్తిగా సమసిపోకపోవడం విచారకరమని రాష్ట్ర మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ఇక్కడ సర్వసేవాసంఘం మహాసభలో అన్నారు

సర్వసేవా సంఘం మహాసభలు నేడిక్కడ ప్రారంభమయాయి. రేపు ఎల్లుండి ఇవి కొనసాగుతాయి. ఈ మహాసభలకు ఆహ్వాన సంఘం అధ్యక్షులు మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి. శ్రీ తిమ్మారెడ్డి తమ స్వాగతోపన్యాసంలో ఇంకా ఈ కింది విధంగా పేర్కొన్నారు:

"మానవులలో లోలోన దాగివున్న మానవత్వాన్ని వికసింపచేయడమే ఆశయంగా నిర్మాణ కార్యక్రమాన్ని రూపొందించారు గాంధీజీ. అట్టి నిర్మాణ కార్యక్రమాన్ని చేయాలని దేశంలోని వివిధరంగాలలో సర్వోదయ కార్యకర్తలు చేస్తున్న కృషి ప్రశంసనీయమైనది.

నూతన వ్యవస్థ

"రాజకీయ స్వాతంత్ర్యం, మానవ సమగ్రాభ్యుదయానికి సోపానంగా మాత్రమే గాంధీజీ ఆశించారు. స్వాతంత్ర్యపరం మానవులు అందరకు అందుబాటులో వుండేటట్లు జేయడానికి గాంధీజీ విశదమైన అర్థిక తత్వాన్ని మనకు ప్రసాదించారు. గ్రామీణ స్వయంపోషకత్వం, స్వయం సమృద్ధి, స్వయం సహకారం, ఇవి ఆధారపడిన గ్రామస్వరాజ్యం ద్వారానే, రాజకీయ స్వాతంత్ర్యఫలం అందరికీ అనుభవంలోకి రాగలదని గాంధీజీ మనకు సూచించారు. ఈ నూతన సాంఘిక వ్యవస్థకు అహింస పునాదిగా వుండవలసిన నిర్దేశించారు.

"దేశ స్వాతంత్ర్య సమరంలో ఉద్భవించిన చైతన్యం ప్రజలలో ప్రజ్వరిల్లుతూనే వున్నది. కాని స్వాతంత్ర్యఫలం పేదలలో విలువను మూలకు నంపిణీ కాకపోవడం వల్లనే దేశంలో అక్కడక్కడ కల్లోలాలు చెలరేగుతున్నవేమో నపిస్తున్నది. మేము మనదేశంలోనే కాకుండా అనేక ఇతర దేశాలలోకూడా ఇలాంటి విషమవాతావరణం అలముకొని వున్నది.

"ఎన్నో నిర్మాణ కార్యక్రమాలు అమలు జరుగుతుండి, దేశం ఎంతో పురోభివృద్ధిని సాధించగలిగినప్పటికీ మన గమ్యం ఇంకా దూరంగా వున్నదనిపిస్తుంది. ప్రజాశక్తిని చైతన్యవంతం చేసే దాన్ని ఉపయోగించుకోవడానికి ఎంతో ప్రయత్నం జరిగింది కాని ఇంకా అది పూర్తిగా సఫలం కాలేదనే చెప్పవచ్చు.

ప్రజల చైతన్యం

"ప్రజా చైతన్యాన్ని సన్మార్గమైన మార్గంలో పెట్టి వారిలో అహింసాయుతమైన భావ పరివర్తనాన్ని తీసుకొని వచ్చి, గాంధేయతత్వానురూపమైన నూతన జీవిత విధానాన్ని వారు అలవర్చుకొనేటట్లు చేయవలసిన బాధ్యత ప్రతి నిర్మాణకార్యకర్త మీద ఎంతో ఉన్నది.

"గత ఇరవై ఏండుగా భారతదేశంలో గాంధీజీ ఆశించిన సమసమాజ నిర్మాణానికి సర్వోదయ కార్యకర్తలు కృషిచేస్తున్న మాట వాస్తవమే అయినప్పటికీ, ఇంకా ఎంతో కృషి జరిగవలసి వున్నది. దీనికై ప్రతి ఒక్కరు అహోరాత్రాలు కృషి చేస్తే కాని ఆశయసిద్ధి నెరవేరదు.

"దేశంలో జాతీయ సంపద ఎన్నో రెట్లు పెరుగుతున్నప్పటికీ, అర్థిక అసమానతలు మాత్రం పెరుగుతూనే ఉన్నాయి. అదే విధంగా దేశంలో కొన్ని ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందవలసి ఉన్నది.

'ఒకవంక కోట్ల రూపాయల వ్యయంతో ప్రణాళికల పరంగా, స్వతంత్ర ప్రజాసేవా సంస్థల పరంగా నిరంతరం కృషి జరుగుతున్నప్పటికీ, ఇంకా లోటు కనబడుతున్నది. ఎవరికీ తృప్తికలగడంలేదు.

"దేశంలో రాజకీయ, సాంఘిక, అర్థిక తదితర రంగాలలో నైతికవిలువలు లోపించి ఎన్నో అక్రమాలు, అరాచకాలు జరుగుతున్నట్టు చూస్తున్నాం వీటన్నిటినీ దూరగా అవగాహన చేసుకొని, వాటి నివారణకు, నిరోధానికి తీవ్ర కృషి జరుపవలసిన పవిత్రధర్మం గాంధేయవాదుల అందరిపైన ఉన్నది. ఈ విషయంలో ఆత్మపరిశోధన చేసికోవలసిన అవసరం వున్నది కూడా.

"గాంధేయ తత్వ ప్రచారం నేడు దేశానికి అన్ని పాలియాలు ఎంత ముఖ్యమో, అంత ముఖ్యమని నమ్ముతున్నాను. దేశంలోని ప్రతి అణువునూ ఈ ప్రచారం స్వీకరించి పునీతం చేయాలి మనం అందరికి మూలధాతువుగా ఉన్న మానవుని దివ్యపరిణామం తీసుకురావడంలో గాంధీ తత్త్వ ప్రచారం ప్రధాన పాత్ర వహించగలదనడంలో ఎట్టి సందేహంలేదు. ఈ కార్యక్రమాన్ని పెద్దయెత్తున ఇతోధికంగా, జయప్రదంగా జరపాలి.

"గాంధీజీ ప్రతిపాదించిన నిర్మాణ కార్యక్రమం, విశద నిర్మాణ సంస్థల ద్వారా ముమ్మరంగా దేశమంతటా కొనసాగుతున్నది. భారీ గ్రామోద్యోగ పరిశ్రమలను విరివిగా నెలకొల్పలేనేకాని, నిరుద్యోగులైన దేశీయులకు చేతినిండా పని కల్పించలేము.

"మద్యనిషేధం కార్యక్రమాన్ని విజయవంతం చేయడమా లేక విడిచిపెట్టడమా అనే విషయంలో తుది నిర్ణయం తీసుకోవలసి అవసరమైనది.

"గాంధేయ తత్వ ప్రచార ప్రజాస్వామికం విస్తృతంగా నెలకొనడానికి కూడా మనం కృషి చేయవలసి వుంటుంది, వివిధ విషయాలకు, సమస్యలకు జాతీయ అంతర్జాతీయ వ్యవహారాలకు సంబంధించిన వాస్తవాలు సామాన్య ప్రజలకు తెలియజెప్పడం వల్ల కూడా అనేక దురభిప్రాయాలను నివారించవచ్చు."

ఆకాశవాణి

శుక్రవారం ఏప్రిల్ 25

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6.00 వందేమాతరం, 6.10 భక్తి రంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పొలంపనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గాంధీమార్గం, 8.15 ఆంగ్లంలో వార్తలు, 8.30 హైదరాబాద్‌వలె మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 తరుణీమండలి, 1.30 ఆంగ్లంలోవార్తలు, 1.40 పనిచిపంటలు, 1.50 తెలుగులోవార్తలు, 2.00 వాతావరణం, సా॥ 5.55 స్థానికప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.30 అలీఖాన్, 7.00 తెలుగులోవార్తలు, 7.15 వంటసీమలు, 7.45 యువసాహితి, 8.15 నవతరంగిణి, 9.00 ఆంగ్లంలోవార్తలు, 9.15 చిత్రసీమ, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.40 భక్తి రంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గాంధీమార్గం, 7.40 స్వరవల్లరి, 7.45 సుతిమాల, 7.55 సూక్తి ముక్తావళి, 8.15 ఆంగ్లంలోవార్తలు, 8.30 వాద్యగోష్ఠి, 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 తరుణీమండలి, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులో వార్తలు, 2.00 వాతావరణం, సా॥ 5.55 ప్రసార విశేషాలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయవార్తలు, 6.25 వ్యవసాయ దారులకు, 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 కుటుంబ నియంత్రణ, 7.30 చిత్రసీమ 7.45 యువసాహితి 8.30 రసతరంగిణి, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 చిత్రసీమ, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

288 మీ (1030 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సుగంసంగీత్, మ॥ 2.00 శాస్త్రీయసంగీతం 2.10 ఉర్దూలో వార్తలు, 2.20 సుగంసంగీత్, 8.00 మరాటీకార్యక్రమం, 8.30 సుగంసంగీతం, 8.45 హిందీలో వార్తలు, 9.00 చిత్రపటీ, 9.15 ఉర్దూలో వార్తలు, 9.30 ఉర్దూలో కార్యక్రమం, 10.30 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

416.7 మీ (720 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 నాదస్వరం, 7.15 తమిళంలో వార్తలు 7.30 గాంధీఅంజలి, 7.55 విరామసంగీతం, 8.00 రాగంతానంవల్లవి, 8.45 చిత్రగానం, 9.45 వాద్యసంగీతం : వయొలిన్ 10.00 నాదస్వరం, 10.30 మధురసంగీతం, 10.55 ఆంగ్లంలోవార్తలు, మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం, 1.00 వీరులకు, 1.30 చిత్రగానం, 1.40 వాద్యగోష్ఠి, సా॥ 5.30 సంగీత పారము 6.00 విరామ సంగీతం, 6.10 కార్యక్రమ వివరణ, 6.30 వాద్యసంగీతం, 6.45 శ్రోతలకోసం పాటలు 7.30 వ్యవసాయదారులకు, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.10 బాలమురళీకృష్ణ 11.00 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు—బి

211.3 మీ (1420 కిలోసైకిళ్ళు)

ఉ॥ 6.55 వందేమాతరం, మంగళధ్వని, 7.00 తెలుగులోవార్తలు, 7.30 ఇతిహాసం 8.15 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1.30 ఆంగ్లంలోవార్తలు, 1.50 తెలుగులోవార్తలు సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.30 వ్యవసాయం, 7.00 తెలుగులో వార్తలు, 7.45 చిత్రగానం 8.15 అంజలి, 8.30 వాద్యసంగీతం, 8.45 హిందీలో వార్తలు, 9.00 ఆంగ్లములో వార్తలు, 9.15 ధిల్లి పంచి రిలే, 10.30 ఆంగ్లంలో వార్తలు 10.35 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

కాళహస్తి, చంద్రగిరి తనఖా బ్యాంకులద్వారా రైతులకు ఋణాలు

—రు. 21 లక్షలు మంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) కాళహస్తి, ఏప్రిల్ 23—

చిత్తూరు జిల్లా కాళహస్తి, చంద్రగిరిలోని భూమి తనఖా బ్యాంకులు రైతులకు ఋణాలకోసం మొత్తం రు 21 లక్షలు మంజూరు చేశాయి.

శ్రీ కాళహస్తి సహకార భూమి తనఖా బ్యాంకివారు విశద వ్యవసాయ కార్యక్రమాలకు 1968—69 ఆర్థిక సంవత్సరానికి సుమారు పది లక్షల రూపాయల ఋణాలను గ్రామీణ విద్యుత్శక్తికాం కింద, పడమర పరత్తూరు గ్రామం విద్యుత్శక్తికం కింద రైతులకు మంజూరుచేశారు.

కార్యక్రమాలను చిత్తూరుజిల్లా స్పెషల్ క్యాడరుకి డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ అబ్దుల్ ఖరీంఖాన్, బ్యాంకి అధ్యక్షులు శ్రీ చెన్నుపట్టారెడ్డి పరిశీలించారు.

బావుల త్రవ్వకానికి రు. 4,05,400, బావుల మరమ్మతులకు రు. 33,500 లు విద్యుత్ మోటార్లు కొనుగోలుకు 95 వేలు, ఆయిల్ ఇంజన్ల కోసం రు. రెండు లక్షల 50 వేలు, ట్రాక్టర్లు కొనుగోలుకు రు. 1,28,200 లు, పెట్లకు రు. 45,400 లను కేటాయించారు.

భూమి అభివృద్ధి కార్యక్రమాలకు కూడా తగు రీతిగా ఆర్థిక సహాయం చేయవలసినదిగా రిజిస్ట్రారు తెలిసినట్టు బ్యాంకి కార్యదర్శి శ్రీ కె. సి. వి. రామానుజాచారి ప్రకటించారు.

చంద్రగిరి

చంద్రగిరి భూమి తనఖా బ్యాంకివారు రైతులకు 11 లక్షల రూపాయలను అప్పు రూపేణా 1968—69 లో భూమి అభివృద్ధి కార్యక్రమాలను మంజూరుచేసి పది లక్షల రూపాయలను అప్పుడే బట్వాడా చేసినట్టు స్పెషల్ కేటగిరీ డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ అబ్దుల్ కరీంఖాన్ తెలిపారు.

140 నూతన బావుల త్రవ్వకానికి రు. 3,97,600 లు, 93 ఆయిల్ ఇంజనులు, కరెంటు మోటార్లను అమర్చడానికి రు 2,95,400 లు, 142 మోటార్లు, ఆయిల్ ఇంజన్లను పెట్టు కట్టడానికి రు. 1,25,500 లు, నాలుగు ట్రాక్టర్లను కొనడానికి రు. 90 వేలు, 35 పాత బావుల రిపేరుకు రు. 85,500 లు, పుంజ భూమిని లంకిందల మార్చడానికి రు. 12 వేలను కేటాయించారు.

రాష్ట్రంలో అణు విద్యుత్ కేంద్రం

చతుర్థ ప్రణాళికలో నెలకొల్పాలని ప్రభుత్వం యోచన

రాజమండ్రి, ఏప్రిల్ 22— రాష్ట్రంలో విద్యుత్శక్తి అవసరాలను తీర్చడానికి వీలుగా చతుర్థ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌లో అణు విద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పడం ద్వారా విద్యుత్శక్తి అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్శక్తి మండలి యోచిస్తున్నట్టు విద్యుత్శక్తి మండలి అధ్యక్షులు శ్రీ సి. నరసింహం తెలియజేశారు.

ఇక్కడ విద్యుత్శక్తి అవరేషన్ పర్కిలకు ప్రారంభోత్సవం చేస్తూ అయన ఈ విషయం చెప్పారు.

రాష్ట్రంలో విద్యుత్శక్తి సరఫరా నిమిత్తం ఇంత వరకు 300 కోట్లు పెట్టిందడం జరిగిందని, చతుర్థ ప్రణాళిక అంతానికి 425 కోట్లు వ్యయం చేయడానికి ప్రభుత్వం, విద్యుత్శక్తి మండలి సిద్ధంగా వున్నవని అయన చెప్పారు.

ఈ ఏడు గ్రామీణ విద్యుత్ సరఫరా కార్యక్రమాలకు 18 కోట్లు కేటాయించడం జరిగిందని అయన వెల్లడించారు.

ఐరాని ఆందోళనతో శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ ఇష్టాగోష్ఠి

ఐరాని, ఏప్రిల్ 23— గత నెల 28వ తేదీన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డైరెక్టరు శ్రీ కె.ఎల్.ఎన్. ప్రసాద్ ఐరాని రిఫైనరీకివచ్చినసందర్భంగా ఇక్కడి ఆందోళన అయనతో ఇష్టాగోష్ఠిని ఏర్పాటు చేశారు.

శ్రీ ప్రసాద్ ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు తెలుగువారు. ఇక్కడి టీహోటళ్ళ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారి మధ్య వున్న సఖ్యతను తెలుపుతూ దాని సంతోషించారు.

శ్రీ ప్రసాద్‌తో సర్వశ్రీ పట్టాభిరామ్, ఎస్. ఎస్.ఎన్. రాజు, సి.వి. రామమూర్తి, ఎ.సి. మూర్తి, పైడి రాజు డి.ఎల్.ఎన్. మూర్తి, జి. ఆర్. కె మూర్తి, దారెడి వెంకటాపాలం, జి. బలరాం, వి. రంగారావు, ఎం. రమణ, ఎ. ఎస్. మూర్తి, వి. సీతారామయ్య, సి. కె. రావు, బి. వి. రమణ మొదలయిన వారు సంభాషించారు.

ఆ సందర్భంగా టేపిటివింపు జరిగినది.

ఆంధ్ర అసోసియేషన్ కి కటారి శ్రీ ఎస్. ఎస్, ఎస్. రాజు వందన సమర్పణతో ఇష్టాగోష్ఠి అయ్యి ఎదంగా ముగిసినది.

స్టాండర్డ్ 70 ట్రాన్సిస్టర్

అల్‌వర్డ్ ట్రాన్సిస్టర్‌మరు .5/-ల వాయిదాలమీద మీ ఇంటికి తెప్పించుకొనండి. 3 బ్యాండ్లు 8 ట్రాన్సిస్టర్లుడబుల్ స్పీకర్. మీ ఆర్డరుకోసం నేడే ఇంగ

పశ్చిమ ఆసియా సమస్యపట్టు

ఉ థాంట్ ఆందోళన

సూయెజ్ ప్రాంతంలో దాదాపు యుద్ధ పరిస్థితి ఏర్పడినదని భద్రతా సంఘానికి వివరణ

జోర్డాన్ భూభాగంలోని అరబ్ రిపబ్లిక్ రాడార్ కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడి

న్యూయార్క్, ఏప్రిల్ 23—

సూయెజ్ కాల్వ పొడవునా పరిస్థితి ఆందోళనకరంగా వున్నదని, అక్కడ దాదాపు యుద్ధపరిస్థితి ఏర్పడిందని సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్ నిన్న భద్రతాసంఘానికి సమర్పించిన ఒక నివేదికలో తెలియజేశారు.

ఇజ్రాయెల్, ఈజిప్టు దళాలమధ్య ప్రతిరోజూ సంఘర్షణలు జరుగుతున్న దృష్ట్యా భద్రత సంఘానికి ఆయన ప్రత్యేక నివేదిక సమర్పించారు. సూయెజ్ రంగంలో యుద్ధ విరమణ అమలుకు రాజీలేని ఉ థాంట్ తన నివేదికలో పేర్కొన్నారు.

ఉ థాంట్ తన నివేదికలో ఇంకా ఇలా పేర్కొన్నారు:

"ఇటీవల జరిగిన సంఘర్షణలలో రాకెట్లు, టాంకులు వినియోగిస్తున్నారు. అక్కడివున్న సమితి సైనిక పరిశీలకులు అత్యంత ప్రమాదకర పరిస్థితులలో పని చేస్తున్నారు. కాల్పుల విరమణ సాధనకు ప్రతిపాది ఎంతో తీవ్ర కృషి చేయవలసి వస్తున్నది.

"ఇటీవల జరిగిన కాల్పులలో పెక్కు సమితి పరిశీలక కేంద్రాలకు నష్టం వాటిల్లినది."

అమెరికా హెచ్చరిక

వాషింగ్టన్, ఏప్రిల్ 23 — పశ్చిమ ఆసియాలో యుద్ధ విరమణ ఉల్లంఘనలకు స్వస్తి చెప్పవలసిందిగా అమెరికా నిన్న ఇజ్రాయెల్‌కు, అరబ్ రాజ్యాలకు హెచ్చరిక చేసింది.

ఆ ప్రాంతంలో సంఘర్షణలవల్ల వాషింగ్టన్ తీవ్ర ఆందోళన చెందుతున్నట్టు పరిశీలకులు పేర్కొన్నారు.

ఇజ్రాయెల్‌తో ముఖాముఖి చర్చలకు నాసర్ తిరస్కృతి

న్యూయార్క్, ఏప్రిల్ 23 — పశ్చిమ ఆసియా సమస్యపై ఇజ్రాయెల్‌తో అరబ్ రాజ్యాలు ముఖాముఖి చర్చలు జరపాలన్న ప్రతిపాదనను ప్రెసిడెంట్ నాసర్ తిరస్కరించారు.

అమెరికా టెలివిజన్ సంస్థ చేసిన ఒక ఇంటర్వ్యూలో నాసర్ ప్రసంగిస్తూ జోర్డాన్ రాజు హుస్సేన్ ఇటీవల చేసిన సూచనలను ఇజ్రాయెల్ ఆమోదించాలని కోరారు.

ఇజ్రాయెల్ తరచూ మాట్లాడుతూ విస్తరణ విధానం విడనాడినప్పుడు మాత్రమే మధ్యప్రాచ్యంలో శాంతి నెలకొనగలదని నాసర్ సూచించారు.

1967 లో భద్రతా సంఘం ఆమోదించిన తీర్మానాన్ని అమలుజరపడానికి ఇజ్రాయెల్ అంగీకరించిన పక్షంలో శాంతి సాధ్యమని నాసర్ వివరించారు.

ఇజ్రాయెల్ విమానం కూల్చివేత

జోర్డాన్‌పై దాడుల సందర్భంలో

అమ్మాన్, ఏప్రిల్ 23 — ఇజ్రాయెల్ విమానాలు జోర్డాన్ భూభాగంపై నిన్న రెండుసార్లు దాడులు జరిపినట్టు జోర్డాన్ సైనిక ప్రతినిధి ప్రకటించారు.

ఈ సందర్భంలో ఒక ఇజ్రాయెల్ విమానాన్ని కూల్చివేశామని, మరొక విమానంపై కాల్పులు జరిపామని అయన వివరించారు.

అర్-మహర్ ప్రాంతంపై ఇజ్రాయెల్ విమానాలు దాడిచేసినప్పుడు పెద్దలు సైనికులు, ముగ్గురు పౌరులు మరణించారని, రాత్ గిడ్‌లకు విద్యుత్ ప్రసరిస్తున్నప్పుడు ఒక సైనికునితో సహా 17 మంది గాయపడినారని ఆ ప్రతినిధి వివరించారు.

అరబ్ రిపబ్లిక్ రాడార్ కేంద్రాలపై దాడి

జెరూసలెం, ఏప్రిల్ 23— ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు నిన్న దక్షిణ జోర్డాన్‌లో అరబ్ రిపబ్లిక్ రాడార్ కేంద్రాలపై దాడి చేసినట్టు ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి చెప్పారు ఈ రాడార్ కేంద్రాలలో ముందుగా విమానదాడులను గురించి హెచ్చరికలు చేస్తాయి.

సూయెజ్ కాల్వ పొడవునా యుద్ధ విరమణ ఒప్పందాన్ని అరబ్ రిపబ్లిక్ ఉల్లంఘించినందుకు ప్రతీకార చర్యగా తమ విమానాలు దాడి చేసినట్టు సైనిక వర్గాలు తెలియజేశాయి.

రాడార్ కేంద్రాలను ధ్వంసం చేయడం వల్ల ఇజ్రాయెల్ విమానాల కార్యకలాపాల గురించి అరబ్ రిపబ్లిక్ సైనికాధికారులు పెక్కు వారాలపాటు తెలుసుకొనజాలరని సైనిక ప్రతినిధి చెప్పారు.

జోర్డాన్ స్థావరాలపై ఇజ్రాయెల్ విమాన దాడి

యు.ఎ.ఆర్. కు చెందిన రెండురాడార్ కేంద్రాల ధ్వంసం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 — జోర్డాన్ స్థావరాలపై ఇజ్రాయెలీ విమానాల దాడి పంద సందర్భంగా యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు చెందిన రెండు రాడార్ కేంద్రాలను ధ్వంసం చేసినట్టు పి.టి.ఐ. వార్తలు తెలుపుతున్నవి.

తారాపూర్ అణు విద్యుత్ కేంద్రం

రెండవ రియాక్టర్ పని ప్రారంభం

బొంబాయి, ఏప్రిల్ 23— తారాపూర్ అణువిద్యుత్ కేంద్రం రెండవ రియాక్టర్ ప్రయోగాత్మక విద్యుదుత్పత్తి నిన్న పొద్దుంతం ప్రారంభించింది.

15 మెగావాట్స్ విద్యుత్శక్తి ఉత్పత్తిలో రియాక్టర్ పని ప్రారంభించింది. ప్రస్తుతం ఈ రియాక్టర్ నుంచి మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలకు విద్యుత్ ప్రవహిస్తున్నది.



కర్నూలులో పట్టణ కాంగ్రెసు చేసిన సన్మానానికి అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య సమాధాన మిస్తున్న దృశ్యం

డూబ్‌చెక్ తొలగింపుకు నిరసనగా ప్రాగ్‌లో విద్యార్థుల ప్రదర్శనలు

—యూనివర్శిటీలలో బైఠాయింపు సమ్మె

ప్రాగ్, ఏప్రిల్ 23—

చెక్ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం నుంచి అలెగ్జాండర్ డూబ్‌చెక్‌ను తొలగించినందుకు నిరసనగా విద్యార్థులు ప్రారంభించిన బైఠాయింపు సమ్మె ప్రాగ్‌లోని యూనివర్శిటీ లన్నింటికీ విస్తరించింది.

డూబ్‌చెక్‌ను పదవినుంచి తొలగించినందుకు నిరసనగా ప్రాగ్‌లోని 12 ప్లూర్సీ బైఠాయింపు సమ్మె ప్రారంభించినవి.

ఛార్లెస్ యూనివర్శిటీకి చెందిన ఎకానమిక్ స్కూల్ విద్యార్థులు 2500 మంది నిన్న పొద్దుంతంనుంచి స్కూల్ భవనాలను ఆక్రమించుకొని బైఠాయింపు సమ్మె ప్రారంభించారు.

లిబరల్ ఆర్ట్సు స్కూల్‌లో 1100 మంది విద్యార్థులు మొన్నటి నుంచి బైఠాయింపు సమ్మె చేస్తున్నారు.

విద్యా సంస్థల ముందు పెద్ద ఎత్తున పోలీసు కాపలా ఏర్పాటు చేసినప్పటికీ సంస్కరణలను ప్రవేశపెట్టేవరకు తమ ప్రదర్శనలను కొనసాగించగలమని విద్యార్థులు తమ మ్యానిఫెస్టోలో స్పష్టం చేశారు.

బెజ్నేవ్‌తో హుజాక్ చర్చలు

మాస్కో: ఏప్రిల్ 23 — చెకోస్లావాకియా కమ్యూనిస్టు పార్టీ కొత్త కార్యదర్శి డాక్టర్ గుస్తావ్ హుజాక్ నిన్న ఇక్కడనోవియెట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నేవ్‌తో చర్చలు జరిపారు.

చెకోస్లావాకియా ఉన్నత స్థాయి ప్రతినిధివర్గం నిన్న ఇక్కడకు చేరినవెంటనే చర్చలు జరిపారు.

అలెగ్జాండర్ డూబ్‌చెక్ స్థానంలో పార్టీ కార్యదర్శిగా ఎన్నికైన తర్వాత హుజాక్ మాస్కో రావడం ఇదే ప్రథమం.

ఈ చర్చలలో చెకోస్లావాకియా ప్రధాని ఆర్డ్రిచ్—సెర్నిక్ కూడా పాల్గొన్నారు. కమ్యూనిస్టు దేశాల ఆర్థిక సంస్థ కిరాగ్ర సమావేశంలో పాల్గొనే నిమిత్తం సెర్నిక్ ఇక్కడకు వచ్చారు.

కమ్యూనిస్టుదేశాల ఆర్థిక సంస్థ సమావేశం

కమ్యూనిస్టు దేశాల ఆర్థిక విధానాలను సమన్వయ పరచుకోవాలని సోవియెట్‌యూనియన్ చేసిన ప్రతిపాదనపై ఉత్పన్నమైన విధానాలను గురించి చర్చించడానికి వార్సా కూటంలోని రాజ్యాల అగ్రనాయకులు నిన్న ఇక్కడకు వచ్చారు.

చెకోస్లావాకియా, హంగ్రీ, బల్గేరియా, రుమేనియా, పోలెండ్ నాయకులు నిన్న ఇక్కడ సోవియెట్ ప్రధాని కోసిగిన్, కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్‌లతో చర్చలు జరిపారు.

రాష్ట్రంలోని అనిశ్చిత పరిస్థితి దృష్ట్యా పశ్చిమ బెంగాలులో బ్యాంకింగ్ పరిశ్రమ వ్యవహారాలను పరిశీలించి చేస్తున్నట్టు సెంట్రల్ బ్యాంకు చైర్మన్ శ్రీ పి. సి. పటేల్ తెలిపినట్టు కోయంబతూరు వార్త.

హానోయ్ సైనికులపై అమెరికన్ మెరైన్స్ దాడి

50 మంది మృతి

సైగాన్, ఏప్రిల్ 23— దక్షిణ వియత్నాంలోని అన్‌హోవా నగరం సమీపంలో ఒక నదిని దాటడానికి యత్నిస్తున్న ఉత్తర వియత్నాం సైనికులపై అమెరికన్ మెరైన్స్ దాడిచేసిన పరిణామంగా 50 మంది ఉత్తర వియత్నాం సైనికులు మరణించినట్లు అమెరికా సైనిక ప్రతినిధి ప్రకటించారు.

క్వాంగ్‌నాడు రాష్ట్రంలో అన్‌హోవాకు ఆగ్నేయ దూరంలో 151 మంది ఉత్తర వియత్నాం సైనికులు నదిని దాటడానికి యత్నించగా, అమెరికన్ మెరైన్స్ తుపాకులతో కాల్పులు జరిపారు.

సైగాన్‌కు ఉత్తరంగా 27 మైళ్ల దూరంలో నిన్న రాత్రి జరిగిన మరొక పోరాటంలో 21 మంది ఉత్తర వియత్నాం సైనికులు మరణించారు.

వార్సా యూనివర్శిటీ విద్యార్థినులకు జైలు శిక్షలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23— వార్సా యూనివర్శిటీలో కడచిన ఏడాది ప్రదర్శనలను తెల్పగొట్టిన ఒక రహస్యసంస్థతో సంబంధాలు గలవన్న ఆరోపణలపై ముగ్గురు పోలిష్ విద్యార్థినులకు నిన్న 18 మాసాల జైలు శిక్ష విధించారు.

ఈ కేసు విచారణ జరుగుతున్నప్పుడు విదేశ పత్రికలవారిని న్యాయస్థానానికి హాజరు కావివ్వలేదు.

కడచిన సంవత్సరం వార్సాలో విద్యార్థుల ప్రదర్శనలకు నాయకత్వం వహించారన్న ఆరోపణలపై ఇంతకుముందు తొమ్మిది మంది విద్యార్థులకు, ముగ్గురు లెక్చరర్లకు జైలు శిక్షలు విధించారు.

క్రీడాభిరామం

ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలో ఇండియాకు 14 వ స్థానం

న్యూనిడ్, ఏప్రిల్ 23—

నిన్న ఇక్కడ పరిసమాప్తమైన 30వ ప్రపంచ టేబిల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలో 14వ స్థానం పొందడానికి ఇండియా మూడవ విజయాన్ని సాధించింది.

1967 లో స్టాక్‌హోమ్‌లో జరిగిన ప్రపంచ పోటీలో ఓడిపోయినవారు నిన్నటి పోటీలో 17 వ స్థానం ఆక్రమించారు.

నిన్న జరిగిన పురుషుల వ్యక్తిగత కప్ పోటీలో ఇండోనేషియాపై ఇండియా ఓడిపోయింది

ఇండోనేషియా అయిదు ఆటలు గెలవగా ఇండియా ఒక్కటికూడా గెలవలేదు. ఇండోనేషియా 13 వ స్థానం ఆక్రమించింది.

ప్రపంచ హెవీవెయిట్ మొదటి రౌండ్ పోటీలో జోలింగ్ గెలుపు

హోవన్, ఏప్రిల్ 23— ప్రపంచ హెవీవెయిట్ ఛాంపియన్ షిప్ పోటీలో జోలింగ్ తో ఛాంపియన్ డెవ్ జోన్‌ఇను రెండువాట్లు మొదటి రౌండ్ ఓడించాడు.

గోల్డ్‌కప్ హాకీ పోటీ

జలంధర్ - భిలాయ్ జట్లమధ్య తిరిగి నేడే ఆట ప్రారంభం

బొంబాయి, ఏప్రిల్ 23—నిన్న ఇక్కడ జలంధర్ భద్రతాదళాల జట్టుకు భిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీ జట్టుకుమధ్య తిరిగి ఏర్పాటు చేసిన గోల్డ్‌కప్ హాకీ పోటీలో భద్రతాదళాల జట్టు ఉక్కు ఫ్యాక్టరీ జట్టును ఓడించలేకపోయినందువలన తిరిగి రేపు ఆట ప్రారంభమవుతుంది.

తొలుత జరిగిన ఆటలలో అస్సాం ఎలెవెన్ జట్టు బరోడా లూర్స్ జట్టును అధిగమించింది.

అయితే ఆటలన్నిటిలోకల్లా భద్రతాదళాల జట్టుకు భిలాయ్ జట్టుకు జరిగిన పోటీ ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించింది. అయితే ఆట మాత్రం ఉన్నత ప్రమాణాలలో జరుగలేదు.

భద్రతాదళాల జట్టు ఆధిక్యత కన్పించినా ఆట ప్రారంభమైన 27వ నిమిషంలో వారికి దొరికిన బంగారం లాంటి అవకాశాన్ని వృథాచేసుకొన్నందువల్ల భిలాయ్ జట్టుపై గోలు చేయలేకపోయారు.

విజయవాడలో ఫుట్‌బాల్ టోర్నమెంట్సు

విజయవాడ ఏప్రిల్ 23 — రెండవ వార్షిక తగర్‌సింగ్ మెమోరియల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్సులో పాల్గొనే టీములు ఈనెల 30 వ తేదీన పుగా దరఖాస్తులు పంపాలని సంఘ అధ్యక్షులు శ్రీ నూకల రామారావు తెలియజేశారు.

ఇండియాపై పీకింగ్ ఆరోపణలు

యుద్ధసన్నాహాలు చేస్తున్నట్టు విమర్శ

టోక్యో, ఏప్రిల్ 23— ఇండియా "ఉన్మాదంతో" అయుధాలను పెంచుకొంటున్నదని, చైనాకు వ్యతిరేకంగా యుద్ధ సన్నాహాలు చేస్తున్నదని పీకింగ్ గల సంగళవారంనాడు ఆరోపించింది.

పీకింగ్ అధికార వార్తా సంస్థ నిన్న ఒక ప్రకటనలో ఇలా పేర్కొన్నది: "మీ (ఇండియా) అయుధ విస్తరణ, యుద్ధ సన్నాహాలు సోవియెట్ చైనా ప్రజలను భయపెడతాయని మాకో అభిప్రాయం. మీ ఎత్తుగడ ఎక్కువగా అమెరికా సామ్రాజ్యవాదులు, సోవియెట్ రివిజనిస్టుల సహాయంతో దాడి చేసినా చైనా ప్రజలు తగిన శాస్తి చేయగలరు."

అందివేసిన చేయి:
శ్రీ గిరిజా గైడ్సు
3, 4, 5 తరగతులకు
(ప్రతి తరగతికి అన్ని సబ్జెక్టు ఉంటాయి)
మే లైనవి!
ప్రచురణ:
శ్రీ గిరిజావాణి పబ్లిషర్సు
విజయవాడ - 1.

వ్యవసాయంలో విప్లవాత్మకమైన ప్రగతి



ట్రాక్టర్ ఆర్ ఎస్-09

20 హెచ్. పి.

జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ నుంచి సరఫరా

ఆధునిక యాంత్రిక వ్యవసాయంలో విప్లవాత్మకమైన ప్రగతి సూచకంగా 20 హెచ్. పి. ట్రాక్టర్ ఆర్ ఎస్- 09 ప్రవేశపెడుతున్నారు. ఇట్టి విశిష్టమైన ట్రాక్టర్ మూలంగా వివిధ పరికరాలను ఒకేసారి, ఒకే సమయంలో వినియోగించవచ్చును. ఉదాహరణకు, ఒకే ప్రయోగంలో, ముందు భాగంలో ఎరువులను చల్లే యంత్రం, మధ్యలో సాగుదారీ యంత్రం, చివరి భాగంలో పదునుచేసే సాధనాన్ని ఉపయోగించవచ్చును. అంటే నెడు దొరికే ట్రాక్టర్లలో ఇది అత్యంత పొదుపుదాయకమైన ట్రాక్టర్. ఇండియాలో జరిగిన ప్రయోగాలవల్ల ఈ దేశ పరిస్థితులకు ఇది ఎంతైనా తగినట్టి యంత్రమని ఋజువైనది.



పైకెత్తు డిస్కుతో కూడిన ఎరువులు చల్లే యంత్రం | పైకెత్తు స్ప్రే మరియు డస్టర్‌తో కూడిన యంత్రం | పైకెత్తు సౌకర్యం గల సాగుచేసే యంత్రం | లోహంతో కూడిన లోడ్‌చేసే యంత్రం

ఇప్పుడు భారతదేశంలో

ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్

తమిళనాడు (మద్రాసు) మైసూరు (బెంగుళూరు) ఆంధ్రప్రదేశ్ (హైదరాబాద్) వారి ద్వారా అమ్మబడుచున్నది.

విపణి వీధి

విజయవాడ, ఏప్రిల్ 23—

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రాము	475.00
10 గ్రాములు	4.80

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	360.00
పాలకొల్లులో	320.00
అమలాపురంలో	300.00

ధాన్యం (కొత్తవి)

అక్కుపట్ల	75 కి.గ్రా.	47.00
నెంబర్లు		—

బియ్యం (పాతవి)

అక్కుపట్ల	100 కి. గ్రా	105.00
నెంబర్లు		119.00

అపరాలు

శనగలు	75.00
మినుములు	97.00
పెసలు	102.00
శనగలు	88.00
వేరుశనగకాయ	—
వేరుశనగపప్పు	—
వేరుశనగ నూనె	396.10

మద్రాసు మార్కెట్

మద్రాసు, ఏప్రిల్ 23—
(ఓపెనింగ్)

వేరుశనగపప్పు	144.00
వేరుశనగ నూనె	387.00
వేరుశనగ పిండి	42.00
ఆముదం నూనె	265.00

Printedand Published by K.L.N. Prasad at Andhra Printers Ltd.. Vija yawada.
Editor : Narla Venkateswara Rao.